



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక **PEN POWER TELUGU DAILY** ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 248 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 15 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 248 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 15 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur









# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు









సంపుటి : 11 సంచిక : 248 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 15 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 248 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 15 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి

- తాను బ్రేక్ ఫాస్ట్ లో ఏం తింటాడో చెప్పిన సీఎం చంద్రబాబు
- విజయవాడలో పశుసంవర్ధక శాఖ, టెక్ ఏఐ 2.0 సమ్మిట్
- ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
- తాను ఉదయం పూట కేవలం ఆమ్లెట్ మాత్రమే తింటానని వెల్లడి
- ప్రొటీన్ ఫుడ్ కు ప్రాధాన్యత పెరుగుతోందని వివరణ



**పెన్ పవర్ డెస్క్:** ప్రపంచంలో యువత ఎక్కువగా ఉండేది భారత్‌లోనే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం వచ్చిందని చెప్పారు. అప్పుడప్పుడే వస్తున్న ఐటీని సద్వినియోగం చేసుకున్నామన్నారు. విజయవాడలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టెక్ ఏఐ కాంక్లేవ్‌కు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏ పనైనా సులువుగా చేసుకునే పరిస్థితి వచ్చింది. గతంలో ఎక్కడ చూసినా రహదారులు గుంతలతో కనిపించేవి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రోడ్లను చక్కగా నిర్మించారు. ఇప్పుడు ఎక్కడ చూసినా జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోంది. సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తున్నాం. నేను ఎప్పుడూ విద్యార్థిగానే ఉంటా.. అనునిత్యం కొత్త విషయాలు తెలుసుకుంటా. సాంకేతికత ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంది. సాంకేతిక యుగంలో సమర్థత పెంచుకోవాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉన్నారు.. అందులో తెలుగువాళ్లే అధికం. నా ఆలోచన ఒకటే. మనం బాగుంటేనే చాలదు.. తిరిగి సమాజానికి ఇవ్వాలి" అని చంద్రబాబు అన్నారు.

**తాను బ్రేక్ ఫాస్ట్ లో ఏం తింటాడో చెప్పిన సీఎం చంద్రబాబు**

దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారు అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు బియ్యం అందుబాటులోకి వచ్చాయని, అంతకుముందు చాలా ప్రాంతాల్లో ప్రజలు జొన్నలు, రాగులు వంటి వాటినే ప్రధాన ఆహారంగా తీసుకునేవారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల ఆహారపు అలవాట్లు కూడా గణనీయంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విజయవాడలో పశుసంవర్ధక శాఖ, టెక్ ఏఐ 2.0 సమ్మిట్ లో సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఆసక్తికర అంశాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, చంద్రబాబు నాటి పరిస్థితులను వివరించారు. "కొన్ని ప్రాంతాల్లో రాగి, మరికొన్ని ప్రాంతాల్లో జొన్నలు తినేవాళ్ళు. కానీ, మన నాయకుడు ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి అయ్యాక రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టడంతో అందరికీ అన్నం తినే అవకాశం లభించింది. కరవు ప్రాంతాల్లో కూడా అప్పుడప్పుడే అన్నం తినడం ప్రారంభించారు" అని ఆయన తెలిపారు. అయితే, ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, బియ్యం అధికంగా తీసుకోవడం వల్ల మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. "మనిషి

వివరాలు 11లో..

## రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

- దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు 16న మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- ప్రజాప్రభుత్వంలో పెద్దఎత్తున తరలివస్తున్న పునరుత్పాదక ఇంధన పరిశ్రమలు
- ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూ పవర్



**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ తో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ. 22వేల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేశ్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా నడుమ జరిగిన వ్యూహాత్మక చర్చలు ఫలించడంతో ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ ముందుకు వచ్చింది. రెన్యూ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు తొలిదశలో రెన్యూ సంస్థ

వివరాలు 11లో..

## గాజాలో దారుణం
### వైమానిక దాడిలో 48 మంది పౌరుల మృతి

- ఉత్తర గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, భారీ ప్రాణ నష్టం
- మృతుల్లో 22 మంది చిన్నారులు
- గాజాలో యుద్ధం ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసా గుతున్నాయి. ఇజ్రాయెల్–హమాస్ మధ్య జరుగుతున్న ఘర్షణలతో గాజా ప్రాంతం మరోసారి దాడులతో దద్దరిల్లుతోంది. ఉత్తర గాజాలోని నివాస ప్రాంతాలపై

వివరాలు 11లో..

## వైసీపీకి మరో భారీ షాక్.. కడప మేయర్ పదవి నుంచి తొలగింపు

- ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాక్‌లు
- వైసీపీ నేత, కడప మేయర్ సురేశ్‌బాబుపై ఏపీ ప్రభుత్వం అనర్హత వేటు
- అవినీతి ఆరోపణల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం చర్యలు



**పెన్ పవర్ డెస్క్:** ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా వైసీపీ నేత, కడప మేయర్ సురేశ్‌బాబుపై ఏపీ ప్రభుత్వం అనర్హత వేటు వేసింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆయనను మేయర్ పదవి నుంచి తొలిగించింది. అవినీతి ఆరోపణలతో పాటు ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డిని అవమానించడం, కుటుంబ సభ్యులకు

వివరాలు 11లో..

## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్... శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

- సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం
- హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ



**పెన్ పవర్ డెస్క్:** భారతదేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియామకంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 52వ చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ గవాయ్ ఈ పదవిని అలంకరించిన

వివరాలు 11లో..

## మాచర్ల మున్సిపాలిటీ ఛైర్మన్ గా తురకా కిశోర్ ను తొలగించిన కూటమి ప్రభుత్వం

- మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ తురకా కిశోర్ పదవి నుంచి తొలగింపు
- 15 కౌన్సిల్ సమావేశాలకు హాజరుకాని కారణంగా చర్యలు
- ఏపీ మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 16(1)(కె) ఉల్లంఘనగా నిర్ధారణ
- మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ
- తురకా కిశోర్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడి


వివరాలు 11లో..



**పెన్ పవర్ డెస్క్:** పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ తురకా కిశోర్‌ను ఏపీలోని కూటమి ప్రభుత్వం పదవి నుంచి తొలగిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. వరుసగా 15 కౌన్సిల్ సమావేశాలకు అతడు గైర్హాజరు కావడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. మున్సిపల్ పరిపాలనలో ఛైర్మన్ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడం,

## సింధూ జలాలపై కాళ్ల బేరానికి పాకిస్థాన్!
### భారత్‌కు విజ్ఞప్తి చేస్తూ లేఖ

- సింధూ జలాల ఒప్పందంపై భారత్‌ను పునఃపరిశీలించమని కోరిన పాకిస్థాన్
- జలాల నిలిపివేతతో తీవ్ర కరవు తప్పదని పాక్ జలవనరుల శాఖ ఆందోళన
- ఈ విషయంపై చర్చలకు సిద్ధమని భారత ప్రభుత్వానికి పాక్ లేఖ



**పెన్ పవర్ డెస్క్:** సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం,

వివరాలు 11లో..

## ఈతకు వెళ్లి చెరువులో గల్లంతైన ఐదుగురు చిన్నారులు..
# కడప జిల్లాలో తీవ్ర విషాదం

- బ్రహ్మంగారి మఠం మండలం మల్లేపల్లెలో ఘోరం
- వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన బాలురు
- నలుగురి మృతదేహాలను వెలికి తీసిన గజ ఈతగాళ్లు
- మరో మృతదేహం కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు



**పెన్ పవర్ డెస్క్:** వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన చిన్నారులు ప్రమాదవశాత్తూ చెరువులో మునిగిపోయారు. ఈతకు వెళ్లి నీళ్లలో గల్లంతయ్యారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది విషాదం.

వివరాలు 11లో..

## భూమికి అదే డెడ్ లైన్... జపాన్ పరిశోధకుల అధ్యయనం



**పెన్ పవర్ డెస్క్:** భూగోళం భవిష్యత్తుపై జపాన్‌లోని టోహో విశ్వవిద్యాలయ పరిశోధకులు ఆందోళనకరమైన విషయాలను వెల్లడించారు. సుమారు ఒక బిలియన్ (వంద కోట్ల) సంవత్సరాల తరువాత భూమిపై ప్రాణవాయువు అదృశ్యమవుతుందని, తద్వారా ప్రస్తుతం ఉన్న జీవరాశి మనుగడ అసాధ్యంగా మారుతుందని తమ అధ్యయనంలో తేల్చారు. నాసా కు చెందిన గ్రహ నమూనాలను ఉపయోగించి చేసిన ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత సైంటిఫిక్ జర్నల్ 'నేచర్ జియోసైన్స్' లో 'ది ఫ్యూచర్ లైఫ్‌స్పాన్ ఆఫ్ ఎర్త్స్ ఆక్సిజనరేటెడ్ అట్మాస్ఫియర్'

వివరాలు 11లో..

- మరో 100 కోట్ల సంవత్సరాల్లో భూమిపై ఆక్సిజన్ మాయం
- జీవరాశి మనుగడ అసాధ్యం
- వయసు పైబడే కొద్దీ క్రమంగా మరింత వేడిగా మారనున్న సూర్యుడు

## శత్రు డ్రోన్లకు చెక్! 'భార్గవాస్త్ర' ప్రయోగం విజయవంతం

- స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'
- సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ అభివృద్ధి
- ఒడిశాలో విజయవంతమైన పరీక్షలు
- డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఛేదించనున్న భార్గవాస్త్ర



**పెన్ పవర్ డెస్క్:** దేశ రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. శత్రు డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'భార్గవాస్త్ర' కౌంటర్ డ్రోన్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించారు. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎస్‌డీఏఎల్)

వివరాలు 11లో..

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## దక్షిణం నియోజకవర్గం పునఃరూపకల్పనకై
# సూచనలు సలహాలు స్వీకరణ

4వ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు

**విశాఖ దక్షిణం పెన్ పవర్ మే 14 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రస్తు తం ఉన్న ఎనిమిది జోన్ల పరిధిని పరిపాలనా సౌలభ్యం కొరకు అసెంబ్లీ నియోజకవర్గ పరిధితో పునః రూపకల్పన చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయుటకు సూచనలు సలహాలు స్వీకరించబడునని 4వ జోన్ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా విశా ఖపట్నం దక్షిణం నియోజకవర్గం పరిధి పునః రూపకల్పనకై జోన్-4 సూర్య బాగ్ కార్యాల యం లోని సమావేశ మందిరము నందు తే మే 15 (గురువారం) ఉదయం 10.00 గంటలకు 4 వ జోనుకు సంబంధించి ప్రజా ప్రతినిధులు నివాస సంక్షేమ సంఘాల ప్రతినిధులు వివిధ రంగాలలో అనుభవజ్ఞులైన పౌరుల సూచనలు సలహాలు స్వీకరించుటకై సమావేశాన్ని ఏర్పా టు చేయడమైనదని ఆయన తెలిపారు.

# టి.డి.పి ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం.

- పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణలి
- ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు
- కడపలో మహానాడు ఏర్పాట్లపై మంత్రులు, సీనియర్ నేతలతో మంత్రి నారా లోకేష్ సమావేశం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 14 :** మంగళగిరి/విశాఖపట్నం: కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానా డును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్ల పై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగ ళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాల యంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహా నాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలవురు మం త్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగిం చారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానా డు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యం లోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడు తూ.అన్న ఎన్టీఆర్ దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికా రంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛం దంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానా లు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించను న్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరా జు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధి ఏకలవ్య పాఠశాలలో 12, మరియు 10 తరగతుల్లో శతశాతం ఉత్తీర్ణత

ఈఎంఆర్ ప్రిన్సిపల్ ఎంవి రమణారావు



**గూడెం కొత్తవీధి,మే 14:** సీబీఎస్ 12వ తరగతి మరియు10వ తరగతి ఫలితాలను సిబిఎస్ బోర్డు విడుదల చేసిందని అందులో గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ 12 వ మరియు 10వ తరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ ఎంవి రమణారావు ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తరగతి విద్యార్థులు 74 మంది పరీక్షలు రాస్తే 74 మంది పాస్ అయ్యారని అలాగే పదవ తరగతి విద్యార్థులు 60 మంది పరీక్షలు రాస్తే 60 మంది కూడా ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. బైపీసీ విద్యార్థి ఎం. మోహన్ కృష్ణ కాలేజ్ టాపర్ గా నిలిచారని తెలిపారు.

## పాడేరు గ్రీవెన్స్ లో ఫిర్యాదులపై ఐసిడిఎస్ అధికారుల విచారణ

- అంగన్వాడీఆయాల నియామకంలో





**చింతపల్లి పెన్ పవర్ మే 14 :-** చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో పిసరి మామిడి, కిటుముల పంచాయితీ పకాపు అంగన్వాడీ కేంద్రములకు సంబంధించి వచ్చిన గ్రీవెన్స్ ఫిర్యాదుల మేరకు పరిష్కారం నిమిత్త%శ్రీ% విచారణ అధికారి శ్రీమతి ఏ లక్ష్మీదేవి సిడిపిఓ ఐసిడిఎస్ జీకే వీధి, మరియు జివి రమణ సిడిపిఓ ఐసిడిఎస్ చింతపల్లి, ఏం రామలక్ష్మి ఏ సి డి పి ఓ, ఎస్.కె గౌహరున్నిసా మరియు పి అప్పలనర్సమ్మ హాజరైవిచారణనిర్వహించినారు. విచారణలో పిసిరిమామిడి అంగన్వాడీ గ్రీవెన్స్ ఫిర్యాదు దారు అందుబాటులో లేరు, పాడేరువెళ్లడంతోగ్రామస్తులను కలిసి మరునాడు అనగా 15వ తారీకు ఉదయం తప్పనిసరిగా విచారణకు అందుబాటులో ఉండవలెనని తెలియజేసి పిసిరి మామిడి అంగన్వాడి కేంద్రం విచారణ నిమిత్తం వెళ్లడం జరిగింది. పకాబు అంగన్వాడి కేంద్రంలో ఫిర్యాదు దారులను గ్రామస్తులను సమావేశపరచి విచారణ నిర్వహించడం జరిగింది, విచారణలో గ్రామస్తుడైన రాడా కామేశ్వరరావు సదరు ఫిర్యాదిదారులను మీరు ఎన్నిసార్లు తిరిగినా మీకు జాబు రాదని చెప్పడం వల్ల మినీ కార్యకర్త ఉద్యోగం ప్రాదర్శకంగా జరగలేదేమోనని అనుమానించి, ఫిర్యాదు చేసినామని రాతపూర్వకంగా తెలియజేసినారు. అట్టి విచారణ నివేదికలను సేకరించి పై అధికారులకు తెలియజేయడం జరుగుతుంది





## మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

- సినీ నటులు నందమూరి బాలకృష్ణను అమరా వతిలో మర్యాదపూర్వకంగా భేటీ

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 14 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కు నూతనంగా ఎన్నికైన మేయర్ పీలా శ్రీనివాస రావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖా మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను, అలాగే హిందూపురం శాసన సభ్యులు, సినీ నటులు నందమూరి బాలకృ ష్ణను బుధవారం అమరావతిలో మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని మేయర్ మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు నూతనంగా ఎన్నికైన సందర్భంగా మేయర్ పీలా శ్రీనివాసరావును అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి నేపథ్యంలో మహా విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు జీవీఎంసీ లో సుపరిపాలనను సాగిస్తూ విశాఖ నగర ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయా లు, అందించవలసిన సంక్షేమ కార్యక్రమాలు పై ప్రత్యేక దృష్టి సారించి నగర అభివృద్ధికి కృషి చేయాలని మేయర్ కు మంత్రి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరా వు, విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ నగర జనసేన అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దామచర్ల సత్య, ఏ పీ యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, విఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పట్టాభిరామ్, 69 వ వార్డు కార్పొరే టర్ కాకి గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర



- స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలి
- వీడియో కాన్ఫరెన్స్లో అధికారులను ఆదేశిం చిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
- వడగాలుల (బీట్ ద హీట్) నుంచి ఉపశమనం పొందేలా, పచ్చదనం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని సూచన

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మే 14 :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమా లను అంకితభావంతో నిర్వహించాలని, సత్ఫలి తాలు వచ్చేలా కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రతి మూడో శనివారం చేపడుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల నిర్వహణపై బుధవారం సాయంత్రం తన ఛాంబర్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అజెండా అంశాలకు అనుగుణం గా క్షేత్ర స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టాల ని, మెగా క్లీనింగ్ డ్రైవ్ పెట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని వడగాలుల(బీట్ ద హీట్) నుంచి ప్రజలు ఉపశమనం పొందేలా, పచ్చదనం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతి ఒక్క రూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అంకితభావం ప్రదర్శించాలని చెప్పారు. జిల్లాలో ని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు,చర్చిలు, మసీ దులు, పార్కులు, బస్, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ఆసుపత్రులు తదితర ప్రాంతాల్లో ఈ నెల మూడో శనివారం స్వచ్ఛందంగా పరిశుభ్ర తా చర్యలు చేపట్టాలని ఆయా విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాల ని పేర్కొన్నారు. ఆసుపత్రులు, విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, పారిశ్రామిక ప్రాంతాలు, ఆసుపత్రుల్లో చేపట్టే కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో, కార్యాలయాల పరిధిలో చేపట్టిన పనులకు సంబంధించి ఫోటోలు, ఇతర నివేది కలు సీపీవో ద్వారా నివేదించాలని సూచిం చారు. టెర్రాస్ గార్డెనింగ్, తడిపొడి చెత్త నిర్వహ ణ, పబ్లిక్ టాయిలెట్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అధికారులు ముందుగానే ప్రణాళికలు రూపొందించుకొని స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్య త ఇచ్చి విజయవంతంగా నిర్వహించాలని, అందరినీ భాగస్వామ్యం చేసుకొని ముందుకు సాగాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెను విజయ వంతం చెయ్యండి..

**: కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి...ఎఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్వీఎస్ కుమార్..**



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 14,:** ఈనె ల 20వ తేదీన జరగబోవు సార్వత్రిక సమ్మెను అన్ని సంఘాలు కలసి ఏకత్రాటిపై నిలిచి విజయవంతం చేయాలని ఎఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ బుధవారం పిలుపునిచ్చారు. ఈమేరకు పార్వతీపురం జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి కార్యాలయంలో ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఈ.వి నాయుడుతో మాట్లాడుతూ ముఖ్యంగా కార్మిక సోదరులకు కనీస వేతనం 26 వేలు, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు రెబల్ లేబర్ కోడ్ లను రద్దుచేసి కనీస వేతనం 26 వేలు, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి అవి ఇంతవరకు నోచుకోలేదన్నారు. అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని నేను పేద కుటుంబం నుంచి వచ్చాను ఉద్యోగులను కార్మికులను ఆదుకుంటానని మాయమాటలు చెప్పి నేడు కార్మికులకు వ్యతిరేకమైనటు, కార్పొరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చారన్నారు. కనీస వేతనం అడగకుండా సంఘం పెట్టుకోవడానికి వీలు లేకుండా ఎనిమిది గంటల పని విధానాన్ని తుంగలో తొక్కి రోజుకు 14 గంటలు పని చేసే చట్టాలు తీసుకొని రావడం కార్మిక ఉనికికే ప్రమాదమన్నారు. కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన కార్మిక శక్తిని చూపించాలని ఈ విధానాలను ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కనీస వేతనం ఇవ్వకుండా ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం స్కూల్ స్కావెంజర్స్, మెడికల్, మున్సిపల్, విద్యా రంగాల్లోన కార్మికుల హక్కులను హరిస్తూన్నారన్నారు. ఇలా విధులు నిర్వహిస్తున్నా పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి వేతనాలు లేవని కనీస వేతనం ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే అసంఘటితరంగ కార్మికులైన ఆటో, హమాలీ, స్ట్రీట్ వెండర్స్, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మికుల కోసం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, వేతన బోర్డు కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. లేనిపక్షంలో 20 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతిఒక్క కార్మిక ఉద్యోగ ద్రోహిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును వ్యతిరేకించేందుకు ప్రతి కార్మిక, ఉద్యోగ, కర్షకులు కదం తొక్కాలన్నారు.

# దీపం పథకం పేదలకు వరం:ఎమ్మెల్యే పల్లా





**గాజువాక:పెన్ పవర్ ,మే 13** పౌర సరఫరాల శాఖ సర్కిల్-3 ఆఫీస్ నందు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన దీపం-2 పథకం అవగాహన కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస రావు ని గాజువాక సర్కిల్-3 రేషన్ డీలర్స్ అసోసియేషన్ సెక్రటరీ గంట్యాడ అప్పలరాజు ఘనం గా సత్కరించారు .పేదల సమస్యలు అర్థం చేసుకున్న కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ,అభివృద్ధి పథకాలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.దీపం %-% 2 పథకం అమలు ద్వారా పేద మహిళలకు భరోసా కల్పించేలా సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.గాజువాక పౌరసరఫరాల శాఖ సర్కిల్-త్రీ కార్యాలయంలో పథకం లబ్ధిదారులకు గ్యాస్ సిలెండర్ లను పంపిణీ చేశారు.ముఖ్య అతిథిగా పల్లా పాల్గొని మాట్లాడారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందన్నారు.ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ పేద మహిళల కష్టాలు తీర్చేందుకు దీపం %-%2 పథకం కింద సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు సీఎం చంద్రబాబు అందజేస్తున్నారన్నారని చెప్పారు.చంద్రబాబు హయాంలో గతంలో కూడా దీపం పథకం కింద పేద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించిన విషయాన్ని గుర్తు చేశారు.రాష్ట్రంలో కోటి యాభై లక్షల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి జరుగుతోందన్నారు.కార్యక్రమంలో డీఎస్ఓ భాస్కరరావు,ఏఎస్ఓ కృష్ణ,కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్,నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ మహ్మద్ రఫీ,వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు,ముర్తాజ,లంకా లత,ఆఫీజ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కు 5 ఎకరాలు



- కాపు భవనానికి కేటాయించిన భూమిని పరిశీలించిన గంటా
- కాపు భవనానికి త్వరితగతిన నిధులు మంజూరు చేయిస్తా
- నిర్మాణ పనులు వేగంగా ప్రారంభించండి
- యూనిటీ మాల్, కాపు భవన స్థలాలను పరిశీలించిన గంటా

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మే 14:**తిమ్మాపురం రామానాయుడు స్టూడియో వద్ద ప్రతిపాదించిన యూనిటీ మాల్ విశాఖకు ఒక మైలురాయిగా నిలుస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 5 ఎకరాల్లో రూ.172 కోట్లతో నిర్మిస్తున్న ఈ మాల్ కు కేటాయించిన భూమిని ఆయన బుధవారం సందర్శించారు. అయిదు అంతస్తుల్లో అధునాత నంగా డిజైన్ చేసిన యూనిటీ మాల్ లో కన్వెన్షన్ సెంటర్, మినీ థియేటర్లు, 62 రిటైల్ స్టోర్స్, ఫిట్నెస్ సెంటర్ తదితరాలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కొండ వాలు ప్రాంతంలో ఇచ్చిన ఈ భూమికి కల్పించిన రోడ్డు సదుపాయాల గురించి అధికారులను ఆరా తీశారు. ఇదే ప్రాంతంలో కొండవాలున ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కు ఇచ్చిన 5 ఎకరాల భూమిని కూడా పరిశీలించారు. వచ్చే ఏడాది జూన్ నాటికి భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేష నల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో కొత్తగా హెూటల్స్, రిసార్ట్స్, క్లబ్ లు రావాల్సిన ఆవశ్యకత ఉందని గంటా



చెప్పారు. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కు శాశ్వత భవనం కావాలన్న ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గతంలో కల్చరల్ సెంటర్ కు ఈ భూమిని కేటాయించారని గంటా చెప్పారు. సాంకేతిక అంశాలు పరిష్కారం కాగానే కల్చరల్ సెంటర్ పనులకు శ్రీకారం చుట్టే అవకాశముందున్నారు.కాపు భవనానికి త్వరితగతిన నిధులుఎండాడ దిశ పోలీస్ స్టేషన్ పక్కన కాపు భవనానికి కేటాయించిన భూమిని గంటా పరిశీలించారు. అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఈ భవనం ప్రతిపాదన సాధ్యమైనంత త్వరగా కార్యరూపం దాల్చేట్టు చేస్తామని గంటా హామీ ఇచ్చారు. టీడీపీ హయంలో కాపు భవనానికి కేటాయించిన ఎకరం భూమి విస్తీర్ణాన్ని వైసీపీ ప్రభుత్వం 50 సెంట్లకు తగ్గించిందన్నారు. రూ.6 కోట్ల వ్యయంతో భవన నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారని, త్వరితగతిన నిధులు మంజూరు చేయించి పనులు మొదలయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె.సంగీత్ మాధుర్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, జనసేన వార్డు అధ్యక్షుడు శాఖారి శ్రీనివాస్, రెవిన్యూ, బీసీ సంక్షేమ శాఖలకు చెందిన అధికా రులు, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల స్థానిక సమస్యలు పరిష్కరించాలి..



- సిఐటియు డిమాండ్...

**కురుపాం / పార్వతిపురం,పెన్ పవర్. మే - 14:** మున్సిపాలిటీ పరిధిలోని 75 మంది మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ 2018, 2019, 2020 సంవత్సరాలకు చెందిన డబ్బులను పిఎఫ్ ఖాతాలో కాకుండా కమిషనర్ ఖాతాలో జమ చేయ బడ్డాయని, ఆప్కాస్ విధానం ప్రారంభమైన తర్వాత ఈ సమస్య సాంకేతిక సమస్యగా మారిందని దీనిని పరిష్కరించాల్సిన అధికారులు ఐదు సంవత్సరాలుగా సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేయకపోవడం సమంజసం కాదని సిఐటియు జిల్లా కార్యదర్శి బివి రమణ ,గొర్లి వెంకటరమణ లు అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కమిషనర్ తో ఈ సమస్యలపై చర్చలు జరిపారు. ఇప్పటికైనా స్థానిక మున్సిపల్ కమిషనర్ గారు చొరవ చూపి మూడేళ్ల పీఎఫ్ మొత్తాన్ని కార్మికుల యొక్క పిఎఫ్ ఖాతాకు జమ చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, చెత్త సేకరణ బళ్ళు మరమ్మతులకు గురయ్యాన్ని వాటి మరమ్మతులు చేయాలని కమిషనర్ ను కోరారు..పెరుగుతున్న పట్టణ జనాభాకి, విస్తీర్ణానికి, తగినట్టుగా అదనంగా కార్మికులను నియమించాలని నాయకులు కోరారు.. ఈ సమస్యలపై తక్షణమే చర్యలు చేపడతానని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి సూరిబాబు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ సింహాచలం, నాగవంశం మల్లేష్, శంకరరావు, మామిడి శివ, తదితరులు పాల్గొన్నారు.

# 2005 సమాచార హక్కు చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం.



**అనంతగిరి పెన్ పవర్, మే 14.** 2005 సమాచార హక్కు చట్టం పై చిలగల గెడ్డ రైతులకు అవగాహన కల్పించిన అనంత గిరి వ్యవసాయశాఖ అధికారిని కే. ఉమా మహేశ్వరి. ఈ కార్యక్రమం వ్యవసాయ శాఖ సంచాలకులు వి . మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించి రైతులతో ఆమె మాట్లాడారు రైతులు కొన్ని చట్టాలు పై అవగాన కలిగి ఉండటం చాలా మంచిదని, చట్టాలు పై అవగాహన కలిగి వుంటే కొన్ని సందర్భాల్లో అధికారులను ప్రశ్నించే హక్కు ఉంటాదని ఆమె అన్నారు 2005 సమాచార చట్టంపై రైతులకు పూర్తిగా అవగాహన కల్పించారు. రైతులు పంట సాగు చేసే విధం ఏ సమయంలో విత్తనాలు నాటాలి, వాటి పై తీసుకొనే జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. ఈ విధంగా పంట సాగు చేస్తే దిగిబడి కూడా అధికంగా వచ్చి రైతులకు అధిక లాభం వస్తుందని ఆమె రైతులు మధ్య తెలిపారు.

# జీసీసీ చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్ ను కలిసిన ఎపిడబ్ల్యుజెఎఫ్ సభ్యులు.



**అనంతగిరి పెన్ పవర్, మే 14.** నూతనంగా ఎన్నికైన ఏపీడబ్ల్యూజెఎఫ్ అరకులోయ మండల కమిటీ సభ్యులు బుధవారం మాజీ మంత్రి వర్యులు రాష్ట్ర జిసిసి ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ను పాడేరు అయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువ తో సత్కరించారు. నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు గతంలో టిడిపి ప్రభుత్వం స్వర్గీయులు కిడారి సర్వేశ్వరరావు పాలనలో మూడు మండలాలు అరకులోయ, అనంత గిరి, డుంబ్రి గుడ ప్రెస్ క్లబ్ భవనం ప్రారంభించి అప్పగించాలని ఆయన్ను కోరారు. ప్రెస్ క్లబ్ భవనం నిర్మించిన 10ఏళ్లు కావస్తున్న నేటి కి ప్రారంభించ లేదని దీంతో ఏపిడబ్ల్యూఎఫ్ ,ఇంజనీరింగ్ అధికారులు భవనాన్ని వినియోగించు కుంటున్నారని ఆయన దృష్టిలో పెట్టడం జరిగింది జీసీసీ చైర్మన్ చొరవ తీసుకోని సమస్య పరిష్కరించి ప్రెస్ క్లబ్ భవనం అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు ఆయనను కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి ప్రెస్ క్లబ్ భవనాన్ని అప్పగించేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరకులోయ ఏపీడబ్ల్యుజెఎఫ్ , మండల అధ్యక్షుడు బిమిడి త్రినాద్, ప్రధాన కార్యదర్శి కె. సింహాచలం, మండల కార్యదర్శి వంతల డేవిడ్, సహాయ కార్యదర్శి రామునాయుడు, కోశాధికారి కె. సింహాద్రి, ,కె రామన్న పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం...

- పనుకువలస ఎం.ఎస్ .ఎం.ఇ పార్కుకు శంకుస్థాపన కార్యక్రమంలో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ..




**కురుపాం / సీతంపేట, పెన్ పవర్, మే 14 :**
పాలకొండ నియోజక వర్గంలో సీతంపేట మండలం పనుకువలస వద్ద ఎంఎస్ ఎంఇ పార్కుకు బుధవారం శాసన సభ్యులు నిమ్మక జయ కృష్ణ శంకుస్థాపన చేశారు.
మొదటి దశలో 27.26 ఎకరాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టుకు రూ.11.39 కోట్లు ఖర్చు జరుగుతుంది.
ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన నిరుద్యోగ నిర్మూలన హామీలో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 సూక్ష్మ చిన్న మధ్య తరహా పార్కులు స్థాపనకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా సీతంపేట మండలం పణుకువలస గ్రామంలో ఎం ఎస్ ఎం ఇ పార్క్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు.
చేసారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తరిమికొట్టి అభివృద్ధిలో అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ ను నిలపడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. పాలకొండ లాంటి గిరిజన నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఇ పార్క్
అందుబాటులోకి వస్తే ఎన్నో గిరిజన కుటుంబాలు అభివృద్ధిలోకి వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్విరామంగా కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి,
మార్కెట్ కమిటి చైర్మన్ సంధ్యారాణి, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ ఎం మురళి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడానికి పెద్దపీట

- ఉత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దే బాధ్యత కోచ్ లదే



**భీమిలి, పెన్ పవర్, మే 14** :విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికి తీసి శిక్షణ నిచ్చి ప్రోత్సహించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్ లలో పాల్గొనే కోచ్ లకు ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో బుధవారం స్పోర్ట్స్ కిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం గర్వించే క్రీడాకారులను తయారు చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడానికి పెద్దపీట వేస్తోందని చెప్పారు. పద్మనాభంలో వాలీ బాల్, రుషికొండ లో వాటర్ స్పోర్ట్స్, కొమ్మాది, బక్క న్నపాలెంలలో ఫుట్ బాల్, రేవిడిలో హ్యాండ్ బాల్, చేపలుప్పాడలో ట్రియతలాన్, కొమ్మా దిలో బాక్సింగ్, మధురవాడలో స్కేటింగ్ కోచింగ్ క్యాంప్ లను నిర్వహిస్తున్నట్లు జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ జూన్ గాలియట్ – గంటా కు వివరిం చారు. అథ్లెటిక్ కోచ్ వైకుంఠ రావు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ లను ప్రారంభించిన లక్ష్మీపురం సర్పంచ్ త్రినాథ్

- నవనిర్మాణ సమితి ద్వారా 14 లక్షలతో మూడు గ్రామాలలో నీటి సౌకర్యం కల్పన.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే14.** ఎన్నో ఏళ్లుగా నీటి సమస్యతో బాధపడుతున్న గ్రామస్తులకు నవనిర్మాణ సమితి ద్వారా మంచినీటి కల్పనతో ఉపశమనం లభించింది. మండలంలో గల లక్ష్మీపురం పంచాయితీ, కెందుగూడ, మొంజగూడ, బొకాయిగూడ గ్రామాల్లో నవనిర్మాణ సమితి ద్వారా నూతనంగా నిర్మించిన మంచి నీటి ట్యాంక్ లను పంచాయితి సర్పంచ్ కొర్రా త్రినాథ్, నవ నిర్మాణ సమితి మేనేజర్ వి.సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో నవ నిర్మాణ సమితి నర్సీపట్నం ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో కేందుగూడ, మొంజగూడ, బొకాయిగూడ మూడు గ్రామాలల్లో సుమారు14 లక్షల రూపాయల ఖర్చుతో మంచి నీటి సౌకర్యం కల్పించారన్నారు. మంచినీటి సౌకర్యం కల్పించినందుకు ఆయా గ్రామాల తరపున నవనిర్మాణ సమితి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. నవనిర్మాణ సమితి ప్రతినిధుల సలహాలతో ఆయా గ్రామస్థులు సమిష్టి శ్రమదానంతో మంచి నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. తమ తమ గ్రామాలలో నీటి కల్పనకు కష్టపడి పని చేసిన మూడు గ్రామస్థులకును అభినందలు తెలిపారు. సమిష్టి బాధ్యత తోనే మూడు గ్రామాలల్లో నీటీ సమస్య తీరిందని తెలిపారు. నీటి ట్యాంక్, కుళాయి సక్రమంగా ఉపయోగించు కోవాలని గ్రామస్థుల ను సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత వి సాధురం, గ్రామ పెద్ద వి జగన్నాదం, నవ నిర్మాణ సమితి సూపర్ వైజర్ లు ఎస్.సుభద్ర, వి.త్రినాథ్, గ్రామస్తులు వి.సూరిబాబు, సీతారాం, నీలకంఠం, డోంబ్రు, కౌసల్య, భగవాన్, గురుబరీ, బిసొం తదితరులు పాల్గొన్నారు.

## తనుజ ఎంటర్ప్రైజెస్ దయాల్ నగర్ 4వ రోజు మజ్జిగ పంపిణీ



**గాజువాక :పెన్ పవర్ ,మే 14** దయాల్ దయాల్ నగర్ పెట్రోల్ బంక్ ఎదురుగా మజ్జిగ చలివేంద్రం తనూజ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన చలివేంద్రాన్ని విశాఖ దమ్ము న్యూస్ వరహాలు పాదచారులకు ప్రజలకు వారే మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకుడు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమం పలువురు అభినందిస్తున్నారు . శ్రీను మాట్లాడుతూ దాశపితాపానికి ఈ మధ్య ఎంతో ఉపసమణాన్నిస్తుందని ఈ వేసవి ఉన్న ప్రతిరోజు కూడా మా వద్ద మజ్జిగ పంపిణీ జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు .

# తొలి బుధవారం అనిమియా యాక్షన్ కమిటీ సమావేశం జరగాలి..

- అసంపూర్తి భవనాలు త్వరగా పూర్తికావాలి
- మలేరియా కేసులు ఉండటానికి వీల్లేదు..
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్..




**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 14 :** జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలో అనిమియా యాక్షన్ కమిటీ సమావేశాన్ని ఇకపై ప్రతి నెలా మొదటి బుధవారం రోజున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వైద్యాధికారులకు స్పష్టం చేశారు. కమిటీ సమావేశంలో తీసుకున్న చర్యలు,తద్వారా వచ్చిన ఫలితాలపై ఇక నుంచి సమీక్షిస్తామని తేల్చిచెప్పారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్యాధికారులు, ఇతర జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో కొత్తగా నిర్మించి
అసంపూర్తిగా ఉన్న సీహెచ్సీలు, పీహెచ్సీలు, బిహెచ్చియులను వినియోగంలోకి తీసుకురావాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ప్రధానంగా సీతానగరం, మామిడిపల్లి, శంబర పీహెచ్సీల పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని, మిగిలిన భవనాలను కూడా వీలైనంత త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చిన్న చిన్న పనులు జరగక భవనాలు నిరుపయోగంగా ఉండటం సబబు కాదని, ప్రభుత్వం తప్పక నిధులు విడుదల చేస్తుందనే భరోసా కల్పించి ఆయా గుత్తేదారులతో పనులు త్వరగా చేయించాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో మలేరియా కేసులు ఉండటానికి వీల్లేదని, పోలియో, ఎయిడ్స్ మాదిరిగా ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించి మలేరియా నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందు కోసం గ్రామ, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మండల స్థాయి కమిటీలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మలేరియా కేసులు లేకుండా చూడాలని తెలిపారు. అలాగే ప్రతి వారం తాగునీటి ట్యాంకులను పరిశీలించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే
కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఉద్బోదించారు. రోగుల పట్ల వైద్యాధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

గర్భిణీ స్త్రీలు, డెలివరీ కేసులను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయాలని, అలాగే గర్భిణీలకు చేయాల్సిన నెలవారీ పరీక్షలు,ప్రసవం అనంతరం పసిపిల్లలకు సమయానుకూలంగా ఇవ్వాల్సిన ఇంజక్షన్లు తదితర వాటిని ఏఎన్ఎంలు బాధ్యతగా చేయాలని అన్నారు. ఏఎన్ఎం,ఆశా వర్కర్, సీ.హెచ్.డబ్ల్యు, ఎం.హెచ్.ఓలలో ఎవరు సక్రమంగా పనిచేయకపోయిన సంబంధిత వైద్యాధికారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.

అనిమియా ముక్త్ పార్వతీపురం దిశగా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పనిచేయాలని అన్నారు. ముఖ్యంగా గర్భిణీల్లో ఉన్న అనిమియా సమస్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో అనిమియాను నివారించేందుకు ఇప్పటికే అదనంగా బలవర్ధక ఆహారం అందించడంతో పాటు ట్యాబ్లేట్లు, ఇంజక్షన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇకపై అనిమియా పేషంట్లను వైద్యాధికారులు, వైద్య సిబ్బంది దత్తత తీసుకొని, నిరంతరం పర్యవేక్షిస్తూ వారిలో అనిమియా లేకుండా చూడాలని తెలిపారు. అభా ఐడీ తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కరరావు, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డా. ఎం.వినోద్ కుమార్, జిల్లా ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహనరావు, డీసీహెచ్ఎస్ డా. జి.నాగభూషణరావు, డిఐఓ ఎం.నారాయణ,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాగ శివజ్యోతి, డీఎంఓ వై.మణి, డెప్యూటీ డీఎంహెచ్ఓలు డా.కె.విజయపార్వతి,
డా.కె.వి.ఎస్.పద్మావతి, డీఆర్డిఏ పీడి ఎం.సుధా రాణి, ఏపీ ఈపిడిసిఎల్ ఎస్.ఈ కె.చలపతిరావు, యుపీహెచ్సీ, పీహెచ్సీ, ఏరియా ఆసుపత్రుల వైద్యాధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఆర్ .సి.టి.సి ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశ యాత్రలు..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 14 :**
ఐఆర్ సిటిసి ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశ యాత్రలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలం సందర్భంగా ఐ.ఆర్ .సి.టి.సి ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాద్ నుండి "భారత్ గౌరవ్" పేరుతో ప్రత్యేక రైలును ఏర్పాటు చేసిందన్నారు.

ప్యాకెజ్ వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

అరుణాచలం – మధురై రామేశ్వరం యాత్ర.

ఈ నెల 22 నుండి 30వ తేదీ వరకు

8 రాత్రులు, 9 పగలు ప్రయాణంలో అరుణాచలం, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరులలో ఉన్న పుణ్య క్షేత్రాల దర్శనం కలిగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రయాణానికి పర్యాటకులు రూ: 14,700 వరకు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ప్యాకెజ్ పేరు: హరిద్వార్ – రిషికేశ్ వైష్ణోదేవి యాత్ర

జూన్ 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు

9 రాత్రులు, 10 పగలు ప్రయాణంలో హరిద్వార్, రిషికేశ్, ఆనందపూర్, నైనా దేవి ఆలయం, అమృతసర్, మాతా వైష్ణోదేవి ఆలయాల సందర్శన ఉంటుందని తెలిపారు. దీని కొరకు రూ:18,510 వరకూ చెల్లించాలని పేర్కొన్నారు.

ప్యాకేజ్ పేరు:

కాశి – అయోధ్య – నైమిశారణ్యం– ప్రయాగరాజ్ (గంగా రామాయణ) యాత్ర

:జూన్ 14 నుండి 22వ తేదీ వరకులి

8 రాత్రులు, 9 పగలతో కూడిన కాశి, అయోధ్య, నైమిశారణ్య, ప్రయాగ్ రాజ్, శ్రీంగవేరపురమ్ ఆలయాలను దర్శించుకునే అవకాశం ఉంటుందన్నారు.

దీని కోసం భక్తులు రూ: 16,200 వరకూ చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

ప్యాకేజ్ పేరు:

ఉజ్జయిని (మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్) త్రయంబకేశ్వర్– భీమశంకర్ ఘృష్టేశ్వర్ (ఐదు జ్యోతిర్లింగ యాత్ర)

జులై 5 నుండి 23వ తేదీ వరకులి

8 రాత్రులు, 9 పగలు ప్రయాణంలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీంశంకర్, ఘృష్టేశ్వర్, ఎల్లోరా, మోవ్, నాగ్పూర్ తో యాత్ర కొరకు పర్యాటకులు రూ: 14,700 వరకు చెల్లించాలని చెప్పారు.

పైన పేర్కొన్న అన్ని ప్యాకేజీలు ఐఆర్ సిటిసి ద్వారా నిర్వహించడం జరిగితుందన్నారు.ఈ దక్షిణ భారతదేశ యాత్రలో రైలు, బస్సు, హెూటల్ ఐఆర్ సిటిసి ఏర్పాటు చేస్తుందన్నారు.

ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం మంచి నీళ్ల బాటిల్స్, పర్యాటకుల ఆలయాల సందర్శన సమయంలో గైడ్ సేవలను ఐఆర్ సిటిసి ఏర్పాటు చేస్తుందన్నారు. ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా ప్రయాణికులకు ప్రయాణ సమయంలో భీమా సౌకర్యాన్ని కల్పిస్తుందన్ని వివరించారు.

పూర్తి వివరాలకు 040-27702407, 9701360701, 9281495845, 9281495843 9281030712,9281030740 మొబైల్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# సేవాతత్పరుడు వాసుపల్లి

- పోలియో పేషెంట్ కి రూ.10,000 ఆర్థికసాయం
- అధికార దాహ కూటమి ప్రభుత్వంలో సంక్షేమం ఎక్కడ
- ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 14** :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు ఏడాది అవుతున్నప్పటికీ పేదలకు ఎక్కడ కూడా సంక్షేమం అమలు చేయకపోవడం దుర దృష్టకరమని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. లి34 వ వార్డు కొబ్బరి తోటకు చెందిన పోలియో పేషెంట్ బొడ్డు ఎల్లాజీ ఇంటికి వెళ్లి వాసుపల్లి గణేష్ కుమార్ పరామర్శించా రు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని రూ.10,000 సొంత నిధులతో ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి భరోసా కల్పించి, ధైర్యంగా ఉండాలన్నారు. లిఏ కష్టమొచ్చిన అందుబాటులో ఉంటానని, వైద్య విద్య అవస రాలకు ఫోన్ కాల్ చేస్తే సహాయం అందిస్తానని తెలిపారులిపేదలకు ఉచితంగా కార్పొరేట్ విద్యా వైద్యం కల్పించాలన్న సంకల్పం కేవలం వైఎస్ఆర్సిపికే ఉందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అకుంఠ దీక్షతో విద్యా వైద్యం లో సంచలమైన మార్పులు తీసుకువచ్చి పేదల ముంగిటకు సేవలు అందజేసిన ఘనత జననే తదే అన్నారు. జననేత జగన్ ను సింగల్ గా ఎదుర్కొనే దమ్ము లేక మూడు పార్టీలు కలిసి కుతంత్ర రాజకీయాలతో అధికారంలోంచి తప్పించినప్పటికీ ఇప్పటికీ జగన్ పై పేదలకు ఉన్న ప్రేమ చెరపలేక పోయారన్నారు. మళ్లీ వచ్చేది జగన్ ప్రభుత్వమేనని, అన్ని వర్గాల ప్రజలకు మంచి రోజులు త్వరలో వస్తాయని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట పద్మావతి, ఆలయ చైర్మన్ లండ రమణ, 34 వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు లింగం శ్రీను, అంబటి అప్పలరాజు, దూడ అప్పారావు,సౌత్ క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షులు సువార్త రాజు (సుబ్రహ్మణ్యం), సౌత్ బూత్ కమిటీ మరియు 39వ వార్డ్ అధ్యక్షులు ముజుబ్ ఖాన్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకుల శ్యామ్, గనగళ్ల రామరాజు, తదితర వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధ్వానంగా సాలూరు- మక్కువ మెయిన్ రోడ్డు....

- గోతుల రోడ్డులో బితుకు బితుకు ప్రయాణం ..
- మాజీ ఉపముఖ్యమంత్రి, తాజా మంత్రి ఉన్నా... ప్రయోజనం సున్నా..
- గతుకుల రోడ్డులో చీకటి వేళ ప్రయాణం... ప్రమాదాలకు నిలయం
- మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టిన కూటమి పాలకులు ..
- గోతుల మయమైన సాలూరు - మక్కువ మెయిన్ రోడ్డు ను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కురుపాం /సాలూరు, పెన్ పవర్, మే -14,** పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు నియోజకవర్గంలో గల సాలూరు మక్కువ మెయిన్ రోడ్డు సొగసు చూడతరమా...? అని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, ఆ పార్టీ ఓబిసి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు బుధవారం సాలూరు నుండి మక్కువ కు రాకపోకలు సాగించే మెయిన్ రోడ్డు ను పరిశీలించారు. రోడ్డంతా ఉన్న గోతులను చూసి వారు విస్మయం వ్యక్తం చేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, తాజా మంత్రి ఉన్న నియోజకవర్గంలో రోడ్ల దుస్థితి చూస్తే బాధాకరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో వారిరువురున్నా ప్రయోజనం సున్నా అన్నారు. గోతులుమయమైన రోడ్డులో ప్రయాణాలు చేస్తున్న ప్రజలు దౌర్భాగ్యం అన్నారు. ప్రజా సంక్షేమం, ప్రజా బాగోగులు చూస్తామని చెప్పి ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు పదవి అలంకరించాక ప్రజా బాగోగులు పక్కన పెడుతున్నారని ఆరోపించారు. వైసీపీ పాలనలో రోడ్లు గోతుల మైమయ్యాయని ప్రజలకు చూపించి, తమ అధికారంలోకి వచ్చిన వెంటనే రహదారుల్లో గోతులు లేకుండా చేస్తామని, అది సంక్రాంతి లోపు రహదారులన్నీ గోతులు లేకుండా చేస్తామన్న కూటమి పాలకులు ప్రజలకు మాయమాటలతో మభ్య పెట్టారని ఆరోపించారు. సంక్రాంతి పోయి చాలా రోజులైందన్నారు. అసలు ఏ సంక్రాంతికి గోతుల లేని రోడ్లు నియోజకవర్గంలో ఉంటాయో... పాలకులు ప్రజలకు చెప్పాలన్నారు సుమారు 20 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే సాలూరు మక్కువ మెయిన్ రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే... మిగతా మారుమూల గ్రామాల పరిస్థితి ఇంకెలా ఉంటుందోనని ఎద్దేవా చేశారు. గతుకుల రోడ్డులో చీకటి వేళ ప్రయాణాలు ప్రమాదాలకు నిలయంగా మారాయన్నారు. గతుకుల రోడ్డులో ప్రజలు బితుకు బితుకుమంటూ ప్రయాణాలు చేస్తున్నారన్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ప్రజల ప్రాణాలపైకి వచ్చే ప్రమాదకర ప్రయాణాలు సాగించే దుస్థితిలో రోడ్లు ఉండటం బాధాకరమన్నారు. ఇదంతా ప్రజలు దౌర్భాగ్యం అన్నారు. ఇక జిల్లాలో రహదారులు భవనాల శాఖ ఉన్నట్లు తమకు అనిపించడం లేదన్నారు. జిల్లాలో పాలన అగమ్య గోచరంగా ఉందన్నారు. కళ్ళ ముందే గతుకుల రోడ్లు కనిపిస్తున్న సంబంధిత అధికారులు, పాలకులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలన్నారు. తక్షణమే సాలూరు మక్కువ మెయిన్ రోడ్డులో గోతులు లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మారుమూల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పార్వతీపురం మన్యం జిల్లా వైపు దృష్టి సారించాలన్నారు

## ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ సేవలు బేషే ..

- మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ..



**కురుపాం / పార్వతీపురం. పెన్ పవర్, మే 14.** ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పార్వతీపురం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టర్ కార్యాలయం లో యూజేఎఫ్ హ్యాండ్ బుక్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూజేఎఫ్ విశాఖ జిల్లా శాఖ అధ్యక్షులు, ఏపియుడబ్ల్యూజే విశాఖ జిల్లా అధ్యక్షులు కే. రాము మాట్లాడుతూ జర్నలిస్టులు సామాజిక దృక్పథం తో సేవలందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతుందన్నారు. యూజేఎఫ్ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఆర్.ఎన్. వర్మ ఆధ్వర్యంలో గత దశాబ్ద కాలానికి పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

సమాచార,పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లోచర్ల రమేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోఉన్న జర్నలిస్టుల ఫోన్ నెంబర్లతో కూడిన ఈ హ్యాండ్ బుక్ ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. డిఆర్ఓ హేమలత మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి లో యూజేఎఫ్ తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు. సీనియర్ జర్నలిస్టు ఆర్ వి ఎస్ కుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర లో అన్ని మండలాల్లో యూజేఎఫ్ బృందం పర్యటించి సందర్భాలు వార్తా కథనాలు రూపంలో ప్రచురణ ద్వారా అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తుందన్నారు. సీనియర్ జర్నలిస్టు డి. హరనాథ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర చరిత్రకారుల గొప్పతనాన్ని తెలియజేసే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నాగు, శాస్త్రి, దివాని, ఏ.శివ, ప్రదీప్ తదితర యూజేఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## అదివో,, అల్లదివో,, శ్రీహరివాసమూ,,,

- సాగర తీరాన అన్నమయ్యకు
- మధురనాద నృత్య నీరాజనం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 14:** సంధ్యా సమయమున సాగరతీరాన కడలి తరంగాల హోరు కు అన్నమాచార్య కీర్తనలకు లయబద్ధంగా నృత్యమాడి ఆహుతులను భక్తి పరవశ్యంగా వినరో భాగ్యమంటూ,, కలగంటి,, కలగంటి,, అదివో అల్లదివో,, శ్రీనివాస కళ్యాణాన్ని కన్నులారా తిలకిస్తూ శృతిలయలకు శృతి కలుపుతూ వైకుంఠ అనే కనులారా గాంచిన భక్తులు పులకించి మరోసారి ఆధ్యాత్మికత వెల్లువెరిసింది. శ్రీమాన్ శ్రీ తాళపాక అన్నమాచార్య 617వ జయంతి మహోత్సవాలు శ్రీవేంకట అన్నమాచార్య సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ తాళ్లపాక స్వామీజీ ఆదేశం ప్రకారం సోమ వారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాకారులు అన్నమయ్యకు నృత్య,నాద నీరాజనం సమర్పించారు. మంగళవారం ఆర్కేబీచ్ కాళీమాత ఆలయం నుంచి వెంకట అన్నమాచార్య సేవా ట్రస్టు ఉభయ రాష్ట్రాల చీఫ్ డైరెక్టర్ సునీత కొఠారి నేతృ త్వంలో శోభాయాత్ర కనులపండువగా నిర్వహిం చారు. శోభాయాత్రలో సుమారు 500 మంది కోలాటం కూచిపూడి కళాకారులు

పాల్గొన్నారు. అన్నమాచార్య విగ్రహం వరకు ఈ యాత్ర కొనసాగింది. అనంతరం అన్నమాచార్యుల వారి విగ్రహం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి సరిపల్లి భాస్కరమ్మ శిష్య బృందం అన్నమయ్య సంకీర్తనలను మధురంగా ఆలపిం చారు. వినరో భాగ్యము...., కలగంటి కలగంటి.... కొండలలో నెలకొన్న...., అదివో అల్లదివో.... వంటి కీర్తనలు ఆహూతులను అలరించాయి. అదే విధంగా కూచిపూడి నృత్య రూపకాలు శ్రీనివాస కళ్యాణం, ఒకపరి ఒకపరి, అదివో అల్లదివో వంటి ప్రసిద్ధిగాంచిన అన్నమాచార్య కీర్తనలకు నృత్య ప్రదర్శనలను ప్రదర్శించి మెప్పించారు.

ఈ కార్యక్రమంలో కళారాధన డాన్స్ అకాడమీ, భాను రేఖ డాన్స్, నృత్య భారతి చిన్నారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ గారు మాట్లాడుతూ 14 శతకంలోనే అన్నమాచార్యుల వారు అప్పటి సామాజిక వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చి భగవంతునికి భక్తులకి అనుసంధానమైన మార్గాన్ని తన సంకీర్తన ద్వారా ప్రపంచానికి అందించారు, అటువంటి భగవత్తోతముని జయంత్ ఉత్సవాల్లో పాల్గొనడం తనకెంతో ఆనందంగా ఉందని కొనియాడారు. తాళ్లపాక వంశీల ఆధ్వర్యంలో నడిచే అన్నమాచార్య సేవ ట్రస్ట్ ద్వారా నేటి సమాజానికి ఎన్నో విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ట్రస్టు ప్రతినిధులను ప్రశంసించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులందరూ ఆధ్యాత్మిక పరవసులైనారు. కార్యక్రమం లో అన్నమయ్య ట్రస్ట్ ప్రతినిధులు మురళీమోహన్, నాగలక్ష్మి,విజయ,లక్ష్మి, సాహిత్య,సుధా,సుమ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి లోకేష్ ని పార్టీ శ్రేణులు





**గాజువాక : పెన్ పవర్ ,మే 14** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి , తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని నగర ఎమ్మెల్యేలతో నగర మేయర్ పీలా శ్రీనివాస రావు మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు , గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు,, విశాఖ నగర జనసేన అధ్యక్షుడు విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దామచర్ల సత్య ,ఏ పి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, విఎమ్ఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పట్టాభిరామ్ , 69 వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.

## జనవాణి లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరన ఎమ్మెల్యే

### సత్ఫలితాలు ఇస్తున్న జలవాని కార్యక్రమంబీ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే14:** సత్ఫలితాలు ఇస్తున్న జనవాణి స్థానిక సమస్యలపై జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జెంట్ స్వీకరించి పలు శాఖల అధికారులకు సూచనలిస్తూ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్. దక్షిణ నియోజకవర్గం

30 ,36, 36 , 38 వార్డ్ ల ప్రజల నుంచి నేరుగా పలు శాఖల అధికారుల సమక్షంలో అర్జీల స్వీకరణ మంగళవారం నిర్వహించారు.

టీడీపీ సౌత్ ఇంచార్జి సుధాకర్ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, ఎమ్మార్వో,జోనల్ కమిషనర్ పలు విభాగాల అధికారులు పాల్గొనే ఈ కార్యక్రమంలో

నియోజకవర్గంలోని సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడమే తన ముందున్న లక్ష్యం అని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మంగళవారం ఏవీఎన్ కాలేజీ దగ్గర 'జనవాణి' కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజవర్గ పరిధిలోని 30,36,37,38 వార్డులకు సంబంధించిన సమస్యలపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున అర్జీలను ఆయన స్వీకరించారు. ఆయా వార్డులోని ప్రధానంగా సీసీ కెమెరాల ఏర్పాటు, రోడ్లు, విద్యుత్ లైట్లు, నూతన రేషన్ కార్డులు, తదితర అంశాలపై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిశితంగా వింటూ వాటిని నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజవర్గాన్ని ఉన్నతంగా అభివృద్ధి చేసిన తర్వాతే ఆయా ప్రాంతాలకు వస్తానని తెలియజేశారు. ప్రజలు సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే జనవాని కార్యక్రమాన్ని చేపట్టానన్నారు. ఆయా దీర్ఘకాలిక సమస్యలను సైతం పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలను అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పాత్ర నిర్వహిస్తానని తెలియజేశారు. ప్రజలు సమస్యలను తనకు నేరుగా తెలియజేయాలన్నారు. తన పేరు చెప్పి ఎవరైనా ఆదేశాలు జారీ చేస్తే నమ్మవద్దని స్పష్టం చేశారు. 30 వ వార్డ్ సమస్యల విషయమై త్వరతగతిన పరిష్కారం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు మరియు ఏపీ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ చైర్మన్ సీతం సుధాకర్ కు వినతి పత్రం అందజేసిన హాకర్స్ కమిటీ అధ్యక్షులు యర్రబిల్లి ప్రభాకర్ రావు. 30 వ వార్డు టిడిపి అధ్యక్షులు సీఎం రమణ. కార్యక్రమంలో అన్ని విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు,పలు వార్డ్ ల కార్పొరేటర్ లు, టీడీపీ, జనసేన, బిజెపి, శ్రేణులు, సిబ్బంది, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాకవరపాలెం పియస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ తుహిన్ సిన్హా



**మాకవరపాలెం, పెన్ పవర్ ( మే 14 ) :** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలోని మాకవరపాలెం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని శుభ్రత, నిర్వహణ, రికార్డుల సంరక్షణను సమీక్షించారు. అన్ని రికార్డులు సమయానికి నవీకరించాలనే సూచనలతో పాటు, నేర నివారణపై మరింత దృష్టి పెట్టాలన్నారు. స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంటున్న నేరాల స్వరూపం గురించి అధికారుల నుంచి సమాచారం తీసుకుని, నేర చరిత్ర గలవారు మరియు అనుమానితులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైతే కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణాపై గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులకు, మహిళలకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ మరియు మహిళా చట్టాలపై శక్తి యాప్ ప్రాముఖ్యతను తెలిపి ప్రతి ఒక్కరూ యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. రహదారి భద్రతా ప్రమాణాలు, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు అనేది నేర నియంత్రణలో కీలకమని, దీనిపై ప్రజలలో అవగాహన పెంచాలని స్పష్టం చేశారు. తనిఖీ అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ తుహిన్ సిన్హా వారి సేవలను అభినందించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సహాయాన్ని అందించేందుకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ తనిఖీలో ఎస్పి తోపాటు నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సిఐ ఎల్.రేవతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కు స్వస్తి పలకాలని జోన్ - 5 హెల్త్ ఆఫీసర్ సునీల్



**ములగాడ, పెన్ పవర్, మే 14 :** పర్యావరణానికి హాని కలిగించే 120 మైక్రోన్ కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ కు స్వస్తి పలకాలని జోన్ - 5 హెల్త్ ఆఫీసర్ సునీల్ ప్రజల కు సూచించారు. బుధవారం 58వ వార్డు పరిధి లో గల శ్రీహరిపురం, గుల్లలపాలెం, కోరమాం డల్ గేట్ తదితర ప్రాంతాలలో ఉన్న దుకాణా లలో విస్తృత తణిఖీలు నిర్వహించి సుమారు 8 కేజీల నిషేధిత ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకొని తగిన అపరాధ రుసుమును విధించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ నిషే ధిత ప్లాస్టిక్ పై ఎప్పటికప్పుడు పలు రూపాలలో అవగాహణ కల్పిస్తున్నా కొంతమంది వ్యాపారు లలో ఎటువంటి మార్పులు రావడం లేదని ఇక నుండి ప్రతీరోజు నిషేధిత ప్లాస్టిక్ పై తణిఖీలు జరుపనున్నామని ఆయా తణిఖీలలో మరలా నిషేధిత ప్లాస్టిక్ ను గుర్తిస్తే ఆయా దుకాణాలను సీజ్ చేయడంతో పాటు వ్యాపారులపై చట్టపర మైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వ్యాపారులను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ డి రవికుమార్, 59, 63 వార్డుల శానిటరీ ఇనిస్పె క్టర్లు సునీల్, రమేష్ తదితరులతో పాటు సచి వాలయాల శానిటరీ సెక్రటరీలు, మేస్త్రిలు పాల్గొన్నారు.

## ఇంటింటికి త్రాగునీరు లో భాగంగా కులాయి ప్రారంభించిన ఎమ్మెల్యే





**చోడవరం పెన్ పవర్ మే 14.** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో మాలుగు సదుపాయాలు కల్పనకు, ముఖ్యంగా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు చెప్పారు. బుధవారం చోడవరం అన్నవరం వీధిలో నూతనంగా నిర్మించిన ఇంటింటి కుళాయిలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో ఇంటింటికి కొళాయిలు ద్వారా మంచిని సరఫరా జరుగుతుందని చెప్పారు. త్రాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఈవో నారాయణరావు టౌన్ ప్రెసిడెంట్ దేవరపల్లి వెంకట అప్పారావు మాజీ వార్డ్ నెంబర్ ఎర్రం శెట్టి చిన్న సకురుకోటి పాల్గొన్నారు.

## పెదబయలులో ఉచిత కంటి వైద్య శిబిరం

- శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యాధునిక వైద్య సేవలు
- మన్యం గాయకుడు డాక్టర్ దుడ్డు సత్యనారాయణ



**స్టాఫ్ రిపోర్టర్,పెదబయలు/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే14:** అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలు మండల కేంద్రంలోని జిటిడబ్ల్యూ స్కూల్ బాయ్స్ 1 పాఠశాలలో ఈ నెల 17న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మన్యం ప్రజా గాయకుడు డాక్టర్ దుడ్డు సత్యనారాయణ వెల్లడించారు. ఈ శిబిరాన్ని విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ సహకారంతో, అనుభవజ్ఞులైన వైద్యుల బృందంతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన్యం ప్రాంతాల్లో పేద ప్రజలు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల చూపు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, వారి కోసం శంకర్ ఫౌండేషన్ సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో పాడేరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన అనుభవంతో, ఇప్పుడు అరకు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు కూడా ఈ సేవలను విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు డాక్టర్ దుడ్డు సత్యనారాయణ చెప్పారు. ప్రస్తుతం ఈనెల 17వ తారీఖున వైద్య శిబిరాన్ని పెదబయలు జిటిడబ్ల్యూ బాయ్స్ స్కూల్ హెడ్‌మాస్టర్ తామర నాగేశ్వరరావు పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుడ్డు సత్యనారాయణ అనుచరుడు మఠం సూర్యనారాయణ పడాల్ పాల్గొన్నారు.

## డీఎస్సీ-ఎస్ జి టి మెటీరియల్ పంపిణీ చేసిన దుమంతి సత్యనారాయణ




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 14:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం గుమ్మల్ల గొంది గ్రామానికి చెందిన గిరిజన నిరుద్యోగి కాకూరి ధారా ప్రసాదుకు గూడెం కొత్త వీధి మండల డిప్యూటీ తహసిల్దార్ దుమంతి సత్యనారాయణ డీఎస్సీ- ఎస్ జి టి స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు.

## జీఓ నెంబర్ 3 పై చర్చించటం హర్షణీయాఅంశం.

- నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి దొన్నుదొర.



**అరకులోయ పెన్ పవర్ 14:**రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్నా నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అరకులోయ మండల కేంద్రం నాలుగు రోడ్ల కూడలి వద్ద టిడిపి శ్రేణులతో కలిసి చంద్రబాబునాయుడు చిత్రపటాన్ని పాలభిషేకం చేశారు. దొన్నుదొర మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జీఓ నెంబర్ 3 సుప్రీంకోర్టు కొట్టేసినప్పుడు వైఎస్ఆర్సిపి పార్టీ కనీసం రివ్యూ పిటిషన్ పెట్టకుండా అమాయక గిరిజనుల నిరుద్యోగులను తప్పుదోవ పట్టించి ధర్నాలు చేయడం సరికాదన్నారు. నేడు గిరిజనుల పక్షపాతి నారా చంద్రబాబునాయుడు గిరిజనుల ఆశాజ్యోతి. నేడు గిరిజన ప్రాంతంలో గిరిజనులకు నూటికి నూరు శాతం ఉద్యోగం కల్పన కొరకు జీఓ నెంబర్ 3 బదులు మరో జీఓ నెంబర్ తీసుకొస్తున్నందుకు గిరిజనుల నిరుద్యోగులు, ప్రజా సంఘాల, తరఫున చంద్రబాబు నాయుడుకి కూటమి ప్రభుత్వం పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, స్థానిక సర్పంచ్ పెట్టేలి దాసుబాబు. ఉప సర్పంచ్ పాడి చందు నిర్మల. భూర్జ లక్ష్మి. మహదేవ్. పొద్దు అమ్మన. సోమేల ఓనాది,నీరాజ లక్ష్మి, తులవతి, గౌరి, గంగా, హారతి. త్రినాథ్,నాగరాజు, కొర్ర నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జిసిసి చైర్మన్ ను కలిసిన ఎపిడబ్ల్యుజెఎఫ్ సభ్యులు.



**అరకులోయ పెన్ పవర్ 14:**పాడేరు జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ అరకులోయ పత్రిక సంఘం సభ్యులు. వివరాలు ఇలా ఉన్నాయి.అరకులోయలో నూతనంగా ఎన్నికైన ఏపీడబ్ల్యూజెఎఫ్ అరకులోయ మండల కమిటీ సభ్యులు బుధవారం రాష్ట్ర జిసిసి ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ను పాడేరు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలో నిర్మించిన అరకులోయ ప్రెస్ క్లబ్ భవనం బకాయి బిల్లుల సమస్య పరిష్కరించి. ప్రెస్ క్లబ్ నూతన భవనం ప్రారంభించి పత్రిక సంఘం సభ్యులకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.ప్రెస్ క్లబ్ భవనం నిర్మించిన 10ఏళ్లు కావస్తున్న నేటి ప్రారంభించలేదని దీంతో ఆర్డబ్ల్యూఎస్,ఇంజనీరింగ్ అధికారులు భవనాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు.తమరు చొరవ తీసుకోని సమస్య పరిష్కరించి ప్రెస్ క్లబ్ భవనం అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించి ప్రెస్ క్లబ్ భవనాన్ని అప్పగించేలా చొరవ తీసుకుంటానని. పెండింగ్ బిల్లుల సమస్యలపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యుజెఎఫ్ కార్యదర్శి వంతల డేవిడ్,మండల అధ్యక్షుడు బిమిడి త్రినాద్,సహాయ కార్యదర్శి రామునాయుడు, కోశాధికారి కె సింహాద్రి, ప్రధాన కార్యదర్శి కె సింహాచలం,కె రామన్న, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరికలు





**చింతపల్లి పెన్ పవర్ :- మే 14 :** పాడేరు నియోజకవర్గం ఇంఛార్జ్ డా. గంగులయ్య సమక్షంలో జనసేన పార్టీ లో చేరిన యువ నాయకులు కూడరామకృష్ణ జనసేన పార్టీ సమావేశంఏర్పాటుచేసిన కార్యక్రమంలోపాడేరునియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ డా, వంపూరు గంగులయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ చైతన్యం దిశగా ఆలోచన చేసే యువత కారణంగా గిరిజన ప్రాంతంలో వేగంగా జనసేన పార్టీ విస్తరిస్తోందని దానికి గల కారణాలు గత ప్రభుత్వం హయంలో స్థానిక వైసీపీ నాయకులు చేసిన పొరపాట్లు అవినీతి పాలన వారి అసెంబ్లీ పోబియలే ప్రధాన కారణమని ఆయనఎద్దేవాచేశారు.గతంలో గిరిజన నిరుద్యోగ యువతకు తీవ్ర నష్టం జరిగిన జీవో నెంబర్ 3విషయమై వారు చేసిన రాజకీయాలు పసిగట్టలేరని అనుకుంటున్నారేమో నిజానికి ఉపాధ్యాయ ఉద్యోగాలకు పోటీ పడే అభ్యర్థులు వారికి వైసీపీకుటిలరాజకీయాలు,నాటకాలు,డ్రామాలు,తెలియదనుకుంటే వైసీపీ నాయకులు పొరపాటు పడినట్టే తమ జీవితాల కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ పొగుడుతూ,బానిసత్వం చేస్తూ గిరిజన జాతికి ద్రోహం చేసినగిరిజనప్రజలుఅవగాహన కలిగి వుండాలని వారు చేసినమోసందగాసామన్యమైనవి కావని అన్నారు.ఈ సందర్భంగా వైసీపీ పార్టీ నుంచి కూడారామకృష్ణనాయకత్వంలో లోతుగెడ్డజంక్షన్ గ్రామస్తులు సుమారు 100 మంది ప్రజానీకం పాడేరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జీ డా. వంపూరు గంగులయ్య చేతుల మీదుగా జనసేన పార్టీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉల్లిసీతారామ్,జనసేననాయకులు ఉగ్రంగి లక్ష్మణ రావు జి.మాడుగుల మండల అధ్యక్షులు మాసాడి భీమన్న, ఐటి ఇంచార్జీ అశోక్,చిన్ని రాజబాబు, మర్రి నాగేష్, మఠం శ్రీను,కూడా అబ్బాయి దొర,తల్లే మూర్తి,ముదిలి సుబ్బు,సత్యనారాయణ మజ్జి,తదితర జనసైనికులు,మహిళలు పాల్గొన్నారు.

## పాడేరు ఐటీడీఏ లో ఉన్న ఉద్యోగులకు బదిలీలు లేవా



- తరాలుగా పాతుకుపోయిన అధికారులను పంపించి గిరిజనులకు విముక్తి కల్పించండి.
- హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుబ్బలక్ష్మి (చిన్ని).

**చింతపల్లి పెన్ పవర్ మే 14:-** పాడేరు ఐటీడీఏ లో దశాబ్దాలకాలంగాఅంటిపెట్టుకొనిదండానడుపుతున్న అధికారులను బదిలీ చేసి వారి ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిరిజనులకు విముక్తి కలిగించాలని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాంగు సుబ్బలక్ష్మి(చిన్ని) అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ. ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన చట్టాలు, హక్కులను కాలరాస్తూ మన్యప్రాంత అభివృద్ధి, గిరిజనుల సంక్షేమం కోసం ఏర్పాటయిన ఐటిడిఏ, గిరిజన సహకార సంస్థలలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు ఏళ్ల తరబడి బదిలీలు కాకుండా పాతుకుపోయిన కొందరు ఉన్నతాధికారుల వలన మన్యప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. వీరిలో ముఖ్యంగా ఐటిడిఏ లో విధులు నిర్వహిస్తున్న ఇంచార్జ్ డిడి రజిని, అడిషనల్ సూపరింటెంట్ శ్రీనివాసరెడ్డి, పాడేరు పంచాయితీ రాజ్ సబ్ డివిజనల్ ఇంచార్జ్ డి ఇ గిడ్డి నరేన్ కుమార్, అరకు వేలి ఏరియా ఆసుపత్రిలో హెడ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న విప్పర్తి స్వర్ణకుమారి లపై బదిలీ వేటు వేయాలని, అదే క్రమంలో వీరి వలన మన్య ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్నఅనేకసమస్యలపై దండకారణ్య విమోచన సమితి (డివిఎల్ ఓ)ఆధ్వర్యంలో విడుదల చేసిన కరపత్రం పై ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. కరపత్రంలోని డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకుంటే వీరిని ప్రభుత్వమే అవినీతికి ప్రోత్సహిస్తుందని భావించాల్సి వస్తుందన్నారు. రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన చట్టాలు, హక్కులు ఇటువంటి అవినీతిపరులకు చుట్టాలుగా మారుతున్నాయని ఆమె ఆరోపించారు. తరతరాలుగా గిరిజన, గిరిజనేతర అనే తమ బేధాలు లేకుండా జీవించే మన్య ప్రాంతంలో ప్రస్తుతం పర్యాటకం ముసుగులో బినామీలతో చొరబడుతున్న గిరిజనేతరుల వలన సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. నాటి ఐఏఎస్ లతో సహా అధికారులందరూ గిరిజన చట్టాలు, హక్కులతో పాటు సంస్కృతి, సంప్రదాయాలతో విలువ నిచ్చే వారని నేడు ఆ పరిస్థితిలేకుండాపోయిందన్నారు.అన్నిశాఖలలోఉద్యోగులకు మూడు లేదా ఐదేళ్లలో బదిలీలు అవ్వవలసి ఉండగా, ఐటీడీఏ లో ఉన్నతాధికారులు మాత్రం దశాబ్దాల తరబడి బదిలీలు కాకుండా పాతుకుపోయి ఉద్యోగులపైనే గాక, ప్రాంతం పైన కూడా అజమాయిషీ చేస్తూ అవినీతి, అక్రమాలకు తెరతీస్తున్నారని ఆమె ఆరోపించారు. త్వరలో జరగనున్న ఉపాధ్యాయ బదిలీల్లో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడేందుకు డిడి రజిని, అడిషనల్ సూపరిండెంట్ శ్రీనివాస రెడ్డి లు పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నారని, ఇటువంటి అధికారులను మన్య ప్రాంతం నుండి తక్షణమే బదిలీ చేయాలని, దండకారణ్య విమోచన సమితి విడుదల చేసిన కరపత్రం పై ప్రభుత్వం తక్షణం స్పందించాలని లేనిపక్షంలో దండకారణ్య విమోచన సమితి నుంచి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

## సబ్సిడీ ద్వారా పవర్ టిల్లర్ మంజురు చేసిన కూటమి ప్రభుత్వం

**చోడవరం పెన్ పవర్ మే 14:** వడ్డాది గ్రామములో బజార్ వీధిలో రైతు భరోసా కేంద్రం వద్ద వడ్డాది గ్రామముకు చెందిన రైతుకు పవర్ టిల్లర్ ను వ్యవసాయ పనుల నిమిత్తం సబ్సిడీ మీద కూటమి ప్రభుత్వం వారు మంజూరు చేయడం జరిగింది

ఈ పవర్ టిల్లర్ ను వడ్డాది టిడిపి టౌన్ అధ్యక్షులు దొండా నరేష్ చేతుల మీదుగా మరియు వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి కలిసి రైతుకి అందించారు

ఈ కార్యక్రమంలో సాయం శేషు, తలారి శంకర్, కోరుకొండ గురుమూర్తి, గుదే గంగరాజు, దండి లక్ష్మణ్ కుమార్, దొడ్డి శ్యాం సుందర్ ,పప్పల దేవుళ్ళు, బైపు శ్రీను, బేరా రాజు, బొబ్బర రమణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## యూనియన్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రావు అధ్యక్షతన కార్మికుల సమావేశం



### గోవాడ షుగర్ ఫ్యాక్టర్ పూర్వ వైభవం తీసుకు రావటానికి కార్యాచరణ.

### షుగర్ ఫ్యాక్టర్ ని ఆదుకోవాలని సీఎం డిప్యూటీ సీఎం కి వినతుల వెల్లువ.

**చోడవరం పెన్ పవర్ మే 14:** చోడవరం సహకార చక్కెర కర్మాగారం గోవాడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సుగర్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె భాస్కరరావు అధ్యక్షతన కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గడచిన

2024 -2025 క్రషింగ్ సీజన్లో ఫ్యాక్టరీ యొక్క పనితీరు పూర్తిగా పడిపోవడం వలన తలెత్తిన ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి ఫ్యాక్టరీ తిరిగి నిలదొక్కుకొని ముందుకు నడిపించడం కోసం రాజకీయాలు మరియు యూనియన్లకు అతీతంగా రైతులు మరియు కార్మికులతో సుగర్ ఫ్యాక్టరీ పరిరక్షణ సమితి ఏర్పాటు చేసుకొని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు గత సంవత్సరం కే కోటపాడు మండలం గొండు పాలెం గ్రామంలో జరిగిన బహిరంగ సభలోను, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు జనసేన నాయకులకు వివిధ సందర్భాల్లో ఇచ్చిన హామీలు మరియు నారా లోకేష్ వడ్డాది గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలోను షుగర్ ఫ్యాక్టరీ రైతులను ఆదుకొనుటకు ప్రభుత్వం అధికారం లోనికి వచ్చిన తర్వాత తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీల మేరకు ప్రస్తుత ఇబ్బందికర పరిస్థితుల నుండి ఫ్యాక్టరీ గట్టు ఎక్కడానికి మరియు ఈ ప్రాంతంలో ఉన్న ఏకైక పరిశ్రమను కాపాడుకొనుటకు ఫ్యాక్టరీ సభ్య రైతుల అభిప్రాయాలను తీసుకొని సుమారుగా 10,000 మంది రైతులను స్వయంగా కలిసి వారి సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని మన స్థానిక శాసనసభ్యులు కె ఎస్ఎన్ఎస్ రాజు మరియు మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి సహకారంతో ఆ విజ్ఞాపన పత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,యువ నాయకులు లోకేష్ బాబు కి,మన పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కి, మంత్రి వంగలపూడి అనిత మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర కి సమర్పించి ఫ్యాక్టరీకి తిరిగి పూర్వ వైభవం తీసుకురావడం కోసం సహాయం చేయమని కోరడం కొరకు తగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని తీర్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ క్రింది ప్రత్యామ్నాయ మార్గాలను గూర్చి కూడా చర్చించడం అయింది.

ఫ్యాక్టరీ యొక్క ఆస్తుల విలువలను ప్రస్తుత మార్కెట్ వాల్యూ మేరకు తిరిగి లెక్క కట్టించి అనగా రీవాల్యుయేషన్ చేయించి ప్రభుత్వ గ్యారంటీతో తక్కువ వడ్డీకి రుణాన్ని మంజూరు చేయమని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎన్సీడీసీ వారికి రానున్న 2025 -2026 సీజన్కు వర్కింగ్ క్యాపిటల్ నిమిత్తము మరియు ప్రస్తుతము రైతులకు కార్మికులు ఉన్న బకాయిలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రయత్నం చేయించమని కోరుటకు తీర్మానించడం అయింది. అదేవిధంగా పూర్తిస్థాయిలో యంత్ర పరికరాల రిపేరు చిత్తశుద్ధి కలిగిన అధికారుల పర్యవేక్షణలో చేయించి రానున్న సీజన్లో 9.5% రికవరీ మరియు కోజనరేషన్ ఉత్పత్తి జరిగే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకున్న ఎడల రెండు సీజన్లలో ఫ్యాక్టరీ తప్పనిసరిగా గాడిలో పడి మంచి ఫలితాలను సాధించి సకాలంలో బకాయిలు చెల్లింపు తో పాటు తీసుకున్న రుణ వాయిదాలను కూడా క్రమం తప్పకుండా తిరిగి చెల్లించడానికి అవకాశం ఉంటుంది అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము.

ఈ సమావేశంలో కార్మిక ప్రతినిధులు బండి శ్రీను, నూకరాజు,జగన్నాధ రావు, సత్యనారాయణ రాజు, అల్లం రామ అప్పా రావు, బివి నూకరాజు మరియు సూపర్వైజర్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాసరాజు రమణ రాజు అప్పలరాజు గార్లు పాల్గొనడం జరిగింది.

# కోడి పిల్లల పెంపకంతో ఆర్థిక అభివృద్ధి





● పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు

**గంగవరం, పెన్ పవర్, మే 14:**నాటుకోడి పిల్లల పెంపకం ద్వారా గిరిజనుల ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వసుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు అన్నారు .రంపచోడవరం మండలం తాళ్లపాలెంలో హిప్పర్ ఇంటర్నేషనల్, నవజీవన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కోడి పిల్లల పంపిణీ పెంపకం వల్ల కలిగే లాభాల ను వివరిస్తూ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఅల్లూరి జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ షరీఫ్, హిఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ శ్యామ్ కట్టా (బెన్నీ) హాజరయ్యారు. అల్లూరి జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ కోడి పిల్లల పెంపకంతో ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని వాటి గుడ్లు, మాంసం వినియోగించడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. గిరిజన ప్రాంతంలో మారుమూల గ్రామాలలో సంస్థలు కోళ్ళ పెంపకం పై శిక్షణ ఇస్తూ ,కోడిపిల్లలను, మేత ఇవ్వటం ఆనందదాయకంగా వుందని అన్నారు . ప్రతీ ఒక్కరూ కోళ్ళను పెంచాలని సూచించారు .రంపచోడవరం పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ షరీఫ్ మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్ లో ఈ నాటు కోళ్ళ పెంపకం పై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపామని అన్నారు . హిఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ శ్యామ్ కట్టా (బెన్నీ) మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా 2020 నుండి రంపచోడవరం డివిజన్లో కోళ్ళ పెంపకం పై అవగాహన సదస్సులు పెడుతూ , శిక్షణాలు ఇవ్వటం జరిగిందన్నారు . గ్రామాలలో కోళ్ళ కు వ్యాక్సిన్లు వెయ్యటానికి అదే గ్రామంలో యువతకు ట్రైనిగ్ ఇచ్చి కేవ్ లుగా నియమించి వారికి ఉపాధి కల్పించామన్నారు . డివిజన్ లో అడ్డతీగల , గంగవరం , రంపచోడవరం మండలాలో గిరిజన రైతులు , ఎఫ్ పి ఓ రైతులకు కోళ్ళ షెడ్ లు నిర్మించి కోడిపిల్లలు, మెతను ఇవ్వటం జరిగిందన్నారు. అలాగే మారేడుమిల్లి , వై .రామవరం మండలాలో కూడా త్వరలో ఈ కోళ్ళ పెంపకం పై అవగాహన కార్యక్రమాలు చేపడతామని అన్నారు . ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏ.డి. డాక్టర్ సూర్యనారాయణ ,కృషి విజ్ఞాన్ కేంద్రం పందిరిమామిడి సైంటిస్ట్ వీరాంజనేయులు ,హిఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ గణేశ్ , అజయ్ , నజీవన్ సిబ్బంది . శ్రీనివాస్ , నాగేశ్వర రావు , శ్యామల ,సాయి వెంకట్ ,చిన్నలు దొర , బాబూరావు ,సత్తిబాబు , పృధ్వి , ప్రశాంత్ , రైతులు , సంఘ సభ్యులు పాల్గొన్నారు .

## చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అన్నదాన భవన నిర్మాణానికి విరాళం





**ఆత్రేయపురం పెన్ పవర్ మే 14:** కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో బుధవారం ఉదయం స్వామి వారి మేలుకొలుపు సేవ, అలంకరణోత్సవం, సుప్రభాత సేవ, ఆలయ అర్చకులు కమనీయమైన మంత్రాలతో అత్యంత వైభవం నిర్వహించారు. అమ్మవారి వసంత మండపంలో అష్టోత్తర పూజలు నిత్య కళ్యాణం లో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు. స్వామి వారి ఆలయ సన్నిధిలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న, ఈతకోట గ్రామానికి చెందిన కె. కె.వి ఎస్ ఎస్ ఎస్ ఆర్ ఎన్ వి వర్మ, సుగుణవతి దంపతులు అన్నదాన భవన నిర్మాణానికి 56,100 రూ, విరాళంగా అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలు చాలుతో ఆశీర్వచనం చేయగా, ఆలయ ఉపకమేశ్వర్ ఎన్ ఎస్ చక్రధరరావు, స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం



**వై రామవరం, పెన్ పవర్,మే 14 :** ఈనెల 15వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

ఎంపీపీ కే ఆనందరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండల పరిధిలో ఉన్న వివిధ శాఖల అధికారులు అందరూ పూర్తి సమాచారంతో హాజరుకావాలని సూచించారు. మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులు అందరూ హాజరుకావాలని ఎంపీడీవో అన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అతి తక్కువ ధరకు ఉచిత ఇసుక-కంఠమణి రామకృష్ణ



**కొవ్వూరు, పెన్ పవర్, మే 14:**కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ ఉచిత ఇసుక విధానం వల్ల కొత్తగా నిర్మాణాలు చేపట్టే ప్రతీ ఒక్కరూ బేస్మెంట్లను ఇసుకతో నింపుతున్నారని, గత ప్రభుత్వంలో సామాన్యులకు అందుబాటులో లేకుండా ఇసుక ధరలు మండిపోవడం వల్ల మట్టితో నింపేవారని టీడీపీ కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలోని సొసైటీ ర్యాంపులు, ఓపెన్ ర్యాంపుల్లో ఇసుక వినియోగదారులకు అతి తక్కువ ధరకు ఇసుక లభ్యమవుతుందని అన్నారు. ర్యాంపు నిర్వహణకు, ఇసుక లోడింగ్ కు అయ్యే ఖర్చు ర్యాంపును బట్టి ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ ధరకు ఇసుకు వినియోగదారులకు ఇసుక అందించడం జరుగుతుందని, ఇది కూటమి ప్రభుత్వం గొప్పతనం అని ప్రభుత్వాన్ని కొనియాడారు. అదేవిధంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్ధేశించిన ఇసుకను స్టాక్ పాయింట్లలో ఇసుకను నిల్వ ఉంచడం జరుగుతుందని తెలిపారు. దీనివల్ల వర్షాకాలంలో ఇసుక వినియోగదారులకు ఇసుక కొరత లేకుండా నూతన నిర్మాణాలు నిర్మించుకోవచ్చునని చెప్పారు. ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఆంధ్రా షుగర్స్ జెఎండి, టీడీపీ సీనియర్ నాయకులు పెండ్యాల అచ్చుత రామయ్య(అచ్చిబాబు) కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కొవ్వూరు నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల బాగోగులను చూస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా వీరిద్దరికి కూడా ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వాన్ని పట్టించుకోని సొసైటీ అధికారులు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,మే 14**: ప్రభుత్వాన్ని పట్టించుకోకుండా సొసైటీ అధికారులు ఇస్తా రాజ్యాంగ వ్యవహరించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సొసైటీ అధికారులు నిర్లక్ష్యంగా ఏకపక్ష ధోరణితో ఒక కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సన్న చిన్న కారు రైతులకు సొసైటీలు శాపంగా మారాయి. రైతులకు రుణాలు మంజూరు చేసి తర్వాత సొసైటీ సిబ్బంది వేధిస్తున్నారు. రైతులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా బహిరంగ వేలం పాట నిర్వహించడం ఏమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 30 సంవత్సరాలుగా ఉన్న బకాయిలను ఇప్పుడు బయటకు తీసి సొసైటీ అధికారులు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. జీలుగుమిల్లి సొసైటీలో 169 మంది రైతులు బకాయిలు చెల్లించాల్సి ఉంది. అయితే సొసైటీ అధికారులు కుట్రపూరితంగా ఒక రైతు కుటుంబానికి చెందినవి మాత్రమే కరపత్రం వేయించి గ్రామాలలో పంచటం విడ్డూరంగా ఉందని రైతులు ప్రశ్నిస్తున్నారు .అన్ని పార్టీలకు చెందిన రైతులు ఉండగా ఒక రైతుకు చెందిన మాత్రమే గ్రామాలలో ప్రచారం చేయడం తగదని అన్నారు. సొసైటీ అధికారులు బకాయిలు కట్టని రైతులను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రైతులకు నోటీసులు ఇవ్వకుండా బహిరంగ వేలం వేయడం అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు .ఒక రైతు కుటుంబం అల్లరి చేసి వారి ప్రతిష్టలను భంగం కలిగిస్తుండటం సొసైటీ అధికారులు పన్నాగం. సొసైటీలు రైతుల అభివృద్ధికి సహకరించక పొగ వారిని మానసికంగా వేధించటం వారి డ్యూటీ అయింది బకాయిలో ఉన్న రైతులు కడితే కట్టించుకోవాలి కానీ వారిపై ఒత్తిడి చేయొద్దు అని ప్రభుత్వం నిబంధనలు పాటించటం అధికారులకు తెలియకపోవడం అవివేకం అని రైతులు ఆరోపిస్తున్నారు.అధికారులు శాఖ పరంగా చర్యలు తీసుకోకుండా వారు ఇష్టం వచ్చినట్లు కరపత్రాలు వేయించి అవమానపరచడం ఏమిటని రైతులు ఆరోపిస్తున్నారు. బకాయిలు పడ్డ రైతులు ఆత్మహత్య శరణ్యంగా వేడుకుంటున్నారు. సొసైటీ అధికారులు ఏకపక్షంగా కొంతమంది రైతులను వేధించటం సరికాదని దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలని బకాయిలు రైతులు వేడుకుంటున్నారు. బకాయిలు ఉంటే రైతులను పిలిచి వన్ టైం సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించాల్సింది పోయి రైతులను వేధించటం సరికాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులను ఇబ్బంది పెడుతున్న సొసైటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. సొసైటీ అధికారులు రైతుల ను వేదించడంతో అక్కడనుండి వేరే బ్యాంకులకు వలస వెళ్లి పోతున్నారు. సొసైటీ అధికారులు ఇస్తారాజ్యంగా వ్యవహరించడంతో రైతులు మనోవేదనకు గురి అవుతున్నారు .సొసైటీ అధికారులు ఇకనైనా రైతులను పిలిపించి బకాయిలు కట్టాలని లేనిపక్షంలో వన్ టైం సెటిల్మెంట్ ద్వారా పరిష్కరించి రైతులను ప్రోత్సహించాలని కోరారు. సొసైటీ అధికారులు ప్రభుత్వానికి సహకరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రైతులను ఇబ్బంది పెడుతున్న సొసైటీ అధికారుల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు .

## ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ జన్మదిన వేడుకలో దెందుకూరి



**అల్లవరం,పెన్ పవర్, మే 14:**ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రఘురామకృష్ణంరాజు పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భీమవరంలోని రాధాకృష్ణ కన్వెన్షన్ వద్ద పెద్దఎత్తున నిర్వహించిన వేడుకలో రఘురామకృష్ణం రాజు కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన్ను గజమాలతో నాయకులు, అభిమానులు సత్కరించారు. సత్తిబాబు రాజుతో పాటు తరలివెళ్లిన పలువురు నాయకులు, కార్యకర్తలు రఘురామకృష్ణంరాజును కలిసి ఆయన పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## హామీలు అమలు లో కూటమి విఫలం.కామన ధ్వజం.



**మండపేట. పెన్ పవర్.మే 14 :**హామీలు అమలు లో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని
అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ కామన ప్రభాకరరావు ధ్వజమెత్తారు.గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగి ఏడాది పూర్తవుతున్నా ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంతో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. మండపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏడాది కాలం లో కనీసం 10 శాతం హామీలు కూడా కూటమి నాయకులు నెరవేర్చలేకపోయారని మండిపడ్డారు. ఏడాది కాలంలో మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా ఇవ్వాల్సిందిగా ఒక్కొక్క సిలిండర్ మాత్రమే ఇచ్చారని చెప్పారు. అది కూడా కొందరికి ఇవ్వకుండా మొండి చేయి చూపారని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు పథకం ఏమైందని ప్రశ్నించారు. ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు పథకం మాట పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు. తల్లికి వందనం కింద ప్రతి బిడ్డకు ఇస్తామన్న నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని చెప్పి, అంత వరకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రభుత్వం నమ్మించి యువత ఓట్లు దక్కించుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు వారికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మరో వైపు రైతులకు ఏటా ఇస్తామన్న 20 వేల రూపాయల సహాయం మాట ఎవరూ ఎత్తడం లేదన్నారు. అటు కేంద్రం లో మోడీ, ఇటు రాష్ట్రం లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ముగ్గురూ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో దారుణంగా విఫలమయ్యారని ఆరోపించారు. ఈ హామీలు ఎప్పుడూ నెరవేరుస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అరాచక పాలన సాగించిందని దుయ్యబట్టారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెడితే ఇప్పుడు వారు వైసీపీ ను మించిన అరాచక పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరుచుకుని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కామన డిమాండ్ చేశారు.

# చేనేతల సమస్యలు పరిష్కరించాలి.ఎమ్మెల్యే వేగుళ్ళ.

**మండపేట. పెన్ పవర్. మే 14 :**మండపేట నియోజకవర్గం కు సంబంధించి చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత ప్రతినిధుల సమావేశం విజయవాడ ఎ1 కన్వెన్షన్ సెంటర్ బుధవారం జరిగింది. ఈ సమావేశం కు బి.సి సంక్షేమం, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మండపేట నియోజకవర్గ చేనేత కార్మికులతో కలసి చేనేత మంత్రి సవిత ను కలసి చేనేత కార్మికుల సమస్యలను వివరించారు. వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై మంత్రి సవిత సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.



## నేడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

### ఎంపీడీవో. సిహెచ్ శ్రీదేవి



**కావలి రూరల్ పెన్ పవర్- మే 14**

కావలి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం కావలి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు ఆలూరి కొండమ్మ అధ్యక్షతన ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి తెలిపారు. కావున ప్రజా పాలకులు, పలు శాఖల అధికారులు వారి వారి శాఖల ప్రగతి నివేదికాలతో సమావేశంలో పాల్గొనవలసినదిగా ఆమె ఒక ప్రకటనలో తెలియజేశారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# చీరాల మున్సిపాలిటీ పీఠం తెదేపా కైవసం










**చీరాల, పెన్ పవర్ ,మే 14**

చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మరియు చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, యువనాయకులు మద్దులూరి అమర్నాథ్ కృషి తో చీరాల మునిసిపల్ కౌన్సిలర్ మీద ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడం జరిగింది.. ముఖ్య అతిధిగా మరియు ఎక్స్ అఫిషియో సభ్యుని హోదాలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ హాజరు అయ్యి తమ మద్దతు తెలియజేశారు. మరో నాలుగు రోజుల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపిక ఉంటుందని అధికారులు తెలిపారు. దీంతో చీరాలలో టిడిపి కూటమి నేతలు కార్యకర్తలు టపాసులు పేల్చి, బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా దివ్యశ్రీకు సన్మానం



**వేటపాలెం,పెన్ పవర్ ,మే 14**

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో బాపట్ల జిల్లా మొదటి ర్యాంకు సాధించిన సజ్జ దివ్యశ్రీని చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య అభినందించారు. రూ.5000/- అందించి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యలో మంచిగా కృషి చేసి మంచి మార్కులు సాధించడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల అశోక్, బాలకృష్ణ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు ఒకరు మృతి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే14 :**

యడ్లపాడు: మండలంలో బుధవారం సాయంత్రం పిడుగు పడి ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు స్పృహ కోల్పోయి ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కారుచోల గ్రామానికి చెందిన 15 మంది మహిళలు మిర్చికోతలకు వెళ్లారు. ఈ నేపథ్యంలో సాయంత్రం సుమారు 5 గంటలకు ఉరుములు, మెరుపులు రావడంతో పనులు నిలుపుదల చేసి ఇళ్లకు వెళ్లాలని పొలం నుండి రోడ్డుపై ఉన్న ఆటో వద్దకు బయలు దేరారు. కొందరు వడివడిగా ముందుకు వెళ్లగా వెనుక వస్తున్న వారికి సమీపాన పిడుగు పడిన భారీ శబ్దం వినిపించింది. దీంతో ముగ్గురు మహిళలు కింద పడిపోయారు. రోడ్డుపైకి వచ్చిన మహిళలు వెనక వారు ఇంకా రాలేదని వెళ్లి చూడగా ముగ్గురు మహిళలు పొలంలో పడిపోవడం గమనించి కేకలు వేయగా, రైతులు పరుగున వచ్చి చూశారు. వారిలో షేక్ పర్వీన్(35) అనే మహిళ చెవుల నుండి రక్త కారి సంఘటనా స్థలిలోనే మృతి చెందగా, మరో ఇద్దరి స్పృహ కోల్పోయారు. వీరిని యడ్లపాడు ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిండంతో ప్రస్తుతం వారికి ఆరోగ్యంగానే ఉన్నారన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, వీఆర్వో కేవీచారి మృతిరాలు నివాసానికి వెళ్లి ప్రాథమిక సమాచారాన్ని సేకరించారు. మృతురాలి భర్త షేక్ సైదావలి భర్త దివ్యాంగుడు తాపీ పనులు చేస్తుండగా, వారికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.



## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పన : డియం శ్రీనివాసులు







**కావలి పెన్ పవర్ - మే 14**

కావలి ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. బస్టాండ్ పరిశుభ్రత కొరకు చెత్తబుట్టలను ఏర్పాటు చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు సిబ్బంది ద్వారా శుభ్రం చేయిస్తున్నామని అన్నారు. తరచూ జరుగుతున్న సెల్ ఫోన్, జేబు దొంగతనాలను నివారించడానికి, సీసీ కెమెరాను ఏర్పాటు చేశామని అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని రెడ్ క్రాస్ వారి సహకారంతో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు, వేసవి కారణంగా వడదెబ్బ నివారించడానికి తగుసూచనలు మైక్ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. పాత మరుగుదొడ్లను రిపేర్ చేయించి, రంగులు వేయించడంతో పాటు నూతనంగా మూత్రశాల నిర్మాణం ప్రారంభించామని అన్నారు. బస్టాండ్ మరియు బస్సులలో క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేశామని, వాటి ద్వారా ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని అన్నారు. ప్రతిరోజూ మెకానికల్ సిబ్బంది, సూపెర్వైసోర్ల తో కలసి టెస్ట్ డ్రైవ్ చేసి, బస్సు కండిషన్ మెరుగు పరుస్తున్నామని వివరించారు. ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలంటే డయల్ యువర్ డియం కార్యక్రమంలో పాల్గొని తమ దృష్టికి తేవాలని ఆయన కోరారు.

### వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా

## యదేచ్చేగా రోడ్ల మీద ప్రయాణం...

**ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరి మీద ఫిర్యాదు చేయాలో అర్థం కాని అయోమయం.. లోక్ సత్తా..**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే14 :**

వినుకొండ దగ్గర్లో జరిగిన రోడ్డు ప్రమాదం కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు వాటి గురించి మాట్లాడుకోవడం మినహా ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇవన్నీ నివారించతగిన ప్రమాదాలని భాను ప్రసాద్ అన్నారు. ప్రపంచంలో ఈ మాదిరిగా మరే దేశంలో రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రాణా నష్టం జరగట్లేదు అని అన్నారు. అయినా, అధికారులు అలసత్వం వీడి పటిష్టమైన చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నారని అన్నారు. చిలకలూరిపేట పట్టణంలో వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా యదేచ్ఛగా తిరగడుతూ ప్రమాదాలకు కారణమవుతున్న పట్టించుకునే నాధుడే లేరని అన్నారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు వాడకుండా నేరాలకు పాల్పడిన, యాక్సిడెంట్స్ చేసి ఆపకుండా వెళితే ఎలా పట్టుకోగలుగుతారని అన్నారు? ప్రధాన రహదారులలో సైతం త్రిబుల్ రైడింగ్ చేస్తున్న, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న, మైనర్లు వాహనాలు నడుపుతున్న తగిన చర్యలు తీసుకోలేకపోవడం విచారకరమని అన్నారు. జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

## శ్రీ కోదండరామ స్వామి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఉదయగిరి పెన్ పవర్- మే 14**

కలిగిరి మండలం పెదపాడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కోదండరామస్వామి, నవమి ఉత్సవాలలో జరుగుతున్న రథోత్సవం కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. శ్రీ సీతా సమేత రామచంద్రమూర్తిని ఎమ్మెల్యే దర్శించి తరించారు. అనంతరం కొద్దిసేపు రథాన్నిలాగారు. పురోహితులు ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రామభక్త బృందం తదితరులు ఉన్నారు.





# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో డా.పాదర్తికి చిరు సత్కారం

**కావలి పెన్ పవర్- మే 14**

జ్ఞాని జైల్ సింగ్ నేషనల్ మెమోరియల్ అవార్డు పొందిన సందర్భంగా పాదర్తి నాగరాజును రెడ్ క్రాస్ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఆర్యవైశ్య ప్రముఖులు,సేవాసత్పరులు,అందరివాడు, అమరావతి జ్యోతి,ఇజం టీవీ రిపోర్టర్ గా జర్నలిజం లో అతి కొద్ది సమయంలో మంచి పేరు సంపాదించుకున్న నంది అవార్డు గ్రహీత డాక్టర్ పాదర్తి నాగరాజు కి ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీజేయు ఆధ్వర్యంలో జ్ఞానీ జైల్ సింగ్ స్మారక జాతీయ అవార్డు పాదర్తి అందుకోవడం అభినందనీయం అని రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి పేర్కొన్నారు. రెడ్ క్రాస్ భవనం లో పాదర్తి నాగరాజు ని దుస్సాలువా తో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటీ చైర్మన్



డీ.రవి ప్రకాష్, డాక్టర్ ముఫ్తీ ఖలీల్ అహ్మద్ ,మొఘల్ సలీమ్ భేగ్, ఆరికట్ల మధుసూదన్, ఒరుగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

## రైతుల అభివృద్ధి చంద్రన్న కే సాధ్యం

## కావలి కాలువకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్.





**కావలి పెన్ పవర్- మే 14**

రైతన్నలకు ఎన్ని విధాల అండగా ఉంటామని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి చెప్పారు. బుధవారం ఆయన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తో కలిసి సంఘం వద్ద కావలి కాలువకు నీటిని విడుదల చేశారు. అక్కడికి చేరుకున్న రైతులు మహిళలు గంగమ్మకు జల హారతులు ఇచ్చారు. కావలి ఉదయగిరి నియోజకవర్గం లోని రైతులు రెండో కారు పంటలు వేసుకునేందుకు 650 క్యూసిక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులకు అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతుల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే సాధ్యమన్నారు. రెండో కారు పంటకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలకు రైతులు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వాటర్ యూజర్స్ అసోసియేషన్ తోపాటు సోమశిల అధికారులు అందరూ కూడా చర్చించుకొని మేము అందరం కూడా ఐఏబీలో తీర్మానం ప్రకారం నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. కావలి కాలువ కింద 74 వేల ఎకరాలు అనాధికరికంగా ఇంకో 24 ఎకరాలు ఉందన్నారు. కావలి ప్రాంతంలో ఉన్నటువంటి 52 చెరువులలో సగం చెరువులో నీళ్లు ఉండటంవల్ల రైతాంగం అంతా కూడా నార్లు పోసుకోవడం కూడా జరిగిందన్నారు. మేజర్, మైనర్ల కింద గాని ఉన్న రైతాంగానికి పంటలు పండించుకునేందుకు ఈరోజు వాటర్ విడుదల చేయడం జరిగిందన్నారు..8.7 టీఎంసీల నీటిని కావలి కాలువకు విడుదల చేయడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులే రైతులని మేము నీరు ఇస్తాం మీరు పంటలు వేసుకోమని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. మెట్ట ప్రాంతానికి రెండోసారి పంటలకి నీరు ఇవ్వడం గతంలో ఎప్పుడు జరగలేదన్నారు. రైతులు నీటిని వృధా చేసుకోకుండా బాధ్యతగా పంటలకు ఉపయోగించుకోవాలన్నారు. నెల్లూరు జిల్లా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు సీఎంఆర్ ద్వారా 1,25,000 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే సుమారు 3 కోట్ల 83 లక్షల వ్యయంతో కాలువలో సిల్క్ రిమూవ్ చేయడం జరిగిందన్నారు. రైతులందరూ కూడా పంటలు సకాలంలో పండించుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మేము అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కావలి,జలదంకి,సంఘం మండలాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## రత్నమ్మ ఫౌండేషన్ ద్వారా

# ప్రతిభా పురస్కారాలు



**కావలి పెన్ పవర్- మే 14**

రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు విశ్రాంత లెక్చరర్ ఎంవి ప్రసాద్ రావు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలు మరియు, ప్రైవేట్ పాఠ శాలలలోని విద్యార్థులకు 2024:25 సం లో జరిగిన ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల లో కావలి డివిజన్ స్థాయిలో 590 పైన మార్కులు సాధించిన విద్యార్థులకు బుధవారం మెమెంటో లు, జీప్ ఫైల్స్ ను ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆర్థో పెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ చైతన్య ద్వారా కారతాళధ్వనుల మధ్య అందించడమైనది. ఈ సందర్భంగా రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు యం వి. ప్రసాద్ రావు,వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. బాష మాట్లాడుతూ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దివంగత శ్రీమతి రత్నమ్మ జ్ఞాపకార్థముగ, విద్యార్థులకు వారిలో నైపుణ్యత, జిజ్ఞాశ, సృజనాత్మక శక్తీ, ప్రతిభ, పెంపొందించుకొని, మంచి ఫలితాలు, సాధించుకొనుటకు, ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిస్తు, బహుమతులు ఇస్తు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఈ ఆవకాశములను సద్వినియోగం చేసుకొని, మంచి ఫలితాలు సాధిస్తే అవే రత్నమ్మ కి మీరిచ్చే, ఘన మైన నివాళులు అని చెప్పారు. గౌరవ అతిధులు విశ్వశాంతి రమణయ్య, విశ్రాంత ఉపతాసీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్ బాబు,లెక్చరర్ చంద్రశేఖర్ రావు,హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘని బాషా, మాట్లాడుతూ ఎక్కడ విద్య విరాజిల్లు తుందో అక్కడ అభివృద్ధి తాండవిస్తుంది అని విద్య అనే మేధాశక్తి తోనే ఎంతటి విజయాన్ని అయినా సాధించవచ్చును అన్నారు. ప్రసాద్ రావు నిర్వహిస్తున్న మంచి కార్యక్రమములు విద్యార్థి లోకానికి, ఎంతో ఉపయోగపడుతుంది అని తెలియచేశారు.

# మహిళ జీవన ఉపాధి పెంపొందించడంపై శిక్షణ కార్యక్రమం

## సంఘాల పనితీరును ప్రశంసించిన డీ.పీ.ఎం.లు





**కావలి రూరల్ - పెన్ పవర్- మే 14**

ఏపీ సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళల జీవన ఉపాధి లను పెంపొందించి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్తని తయారు చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో భాగంగా నెల్లూరు జిల్లాలో మొట్ట మొదటిగా కావలి మండలంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం కావలి క్లస్టర్ హెడ్ క్వార్టర్ లో ఏసీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన 5 మండలాల పరిధిలోని ఏపీఎంలు, సి సి లు మరియు సిబ్బంది కి జిల్లా నుండి వచ్చిన బ్యాంకు లింకేజీ డిపియం. శ్రీనివాసులు, స్త్రీనిధి ఏ జి యం కామాక్షయ్య , ఐ బి .డి పి యం కామాక్షి ఏసీ ఎల్పీ అన్నువల్ క్రెడిట్ - లైవ్లీ హుడ్ ప్లాన్ పై ట్రేనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ట్రైనింగ్లు గ్రామం లో ఉన్నటువంటి ప్రతి స్వయం సహాయక సంఘం లో ఉన్న ప్రతి సభ్యురాలికి 2025-2026 ఆర్థిక సంవత్సరములో వారి కి కావలసిన కనీస అవసరాలు మరియు ఆదాయాన్ని పెంపొందించే విధంగా జీవన ఉపాధి కొరకు రుణ ప్రణాళిక ను వారే స్వయంగా తయారు చేసుకునేలా ఆ వివరాలన్నీ యప్ లో సబ్మిట్ చేసి తద్వారా గ్రామస్థాయి, మండల స్థాయి జిల్లా, రాష్ట్ర, స్థాయి ప్రణాళికని తయారు చేసుకునే విధంగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది అన్నారు. అందులో భాగంగా మధ్యాహ్నం నుంచి ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం 5 మండలాల సిబ్బంది రుద్రకోట గ్రామంలో క్షేత్ర స్థాయిలో కొన్ని గ్రూప్ లు మరియు సభ్యులతో కావలి క్లస్టర్ సిబ్బంది అందరూ పాల్గొని లైవ్లీ హుడ్ యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగింది. అదేవిధంగా యప్ యొక్క పనితీరును కూడా పరిశీలించి దానిలో ఉన్న మెరిట్స్ డి మెరిట్స్ని తిరిగి మళ్ళీ జిల్లా స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలలో చర్చించడానికి ఈ ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. దానికి మోడల్ మండలం గాను మరియు రిసోర్స్ మండలం గాను ఉన్నటువంటి కావలి మండలాన్ని ఎంచుకొని ఇక్కడికి వచ్చామని తెలియజేశారు. వారికి సంబంధించిన ప్రణాళికని నమోదు చేసి సబ్మిట్ చేయడం జరిగిందని వచ్చిన డీపీఎం లు ఇక్కడ సంఘాల పనితీరు గురించి బాగా వర్క్ చేస్తున్నారని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం పి.వి.కృష్ణారావు, సీసీలు రసూల్, బీవీ.ప్రసాద్ యస్.చిరంజీవి, ఎన్.మాల్యాద్రి, ఈ గ్రామ సంఘానికి సంబంధించిన అధ్యక్షురాలు జి.వజ్రమ్మ, వివో టి.నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు ఆదర్శం టీం సేవియర్స్

## టీం సేవియర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**కావలి పెన్ పవర్- మే 14**

నేటి యువతకు సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజషన్ (టీం సేవియర్స్) సేవలు ఆదర్శనీయమని ప్రభుత్వ ఖాజీ, సంఘ సేవకులు డాక్టర్ ముఫ్తి ఖలీల్ అహ్మద్ పేర్కొన్నారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాలలో భాగంగా బుధవారం టీం సేవియర్స్ అధ్యక్షులు మరియు రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు నల్లిపోగు ప్రణీత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ముఫ్తి ఖలీల్ అహ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టీం సేవియర్స్ సేవలు అద్భుతమని అన్నారు. ఈ శిబిరంలో 30 మంది రక్తదానం చేయగా, ఆర్టీసీ ఉద్యోగి జె శ్రీనివాసులు రెడ్డి 34వ సారి, రెడ్ క్రాస్ ఉద్యోగి పద్మావతి 29వ సారి, టీం సేవియర్స్ సభ్యుడు కొండూరు వినీల్ మరియు ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయుడు నెల్లూరు సుభాష్ 20 వ సారి రక్తదానం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, డాక్టర్ పాముూరు శ్రీధర్, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, రక్తకేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమ్య, టీం సేవియర్స్ ధీరజ్, చరణ్, నాగేంద్ర, కరిష్మా, తనిష్క, యశస్విత తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులకు - కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం




**ఉదయగిరి పెన్ పవర్ - మే 14**

ఉదయగిరి మండల పరిధిలోని గడ్డంవారిపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల హెచ్ఎం ఏ. మాలకొండయ్య, ఎస్ఎంసి చైర్మన్ రత్నయ్య అధ్యక్షతన గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజ్ ఆత్మకూరు లెక్చరర్ పి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పదోతరగతి పాసైన విద్యార్థులకు మరియు10వ తరగతికి రాబోయే విద్యార్థులు అనగా ప్రస్తుతం 9వ తరగతి చదివిన విద్యార్థులకు, పేరెంట్స్ కు పాలిటెక్నికల్ మరియు కోర్సుల వల్ల వచ్చేటువంటి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆచరణాత్మక నైపుణ్యాలు, మరియు పరిశ్రమ సంబంధిత శిక్షణ లభిస్తాయని, పాలిటెక్నికల్ విద్య ద్వారా విద్యార్థులు సాంకేతిక రంగాలలో పనిచేయడానికి సంసిద్ధులవుతారని తెలిపారు. సాంకేతిక నైపుణ్యాలు విజ్ఞానాన్ని అందిస్తాయని, ఇవి ఉద్యోగం మార్కెటింగ్ లలో విద్యార్థులకు సిద్ధం చేస్తాయని, ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు, ఇంజనీరింగ్, నిర్మాణము ఇతర పరిశ్రమంలో చేయడానికి చాలా అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి



**బిట్రగుంట పెన్ పవర్ మే 14**

బోగోలు మండలం బేతనిపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు; గోచిపాతల సంజయ్; అనారోగ్యంతో నెల్లూరులోని ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన విషయం బోగోలు మండలం అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు; కావలి ఎమ్మెల్యే దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి తెలపడంతో బేతనిపేట లోని వారి నివాసానికి వచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా కావలి శాసనసభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీఒక కుటుంబం అని సంజయ్ కు పార్టీ అండదండలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఆయనతో మాజీ సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, మాజీ ఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి; లేళ్ల పల్లి సుధీర్ బాబు, జనసేన నాయకులు సిద్దు, మహిళా నాయకురాలు అరుణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు; తదితర నాయకులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న కాకర్ల

**సీతారాంపురం పెన్ పవర్-మే 14**

సీతారాంపురం మండలం బాలాయపల్లె గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఎడమ తిరుపతి శ్రీమతి ఎడమ తిరుపతమ్మ దంపతుల ఏకైక కుమారుడు చిరంజీవి వెంకట ప్రవీణ్ కుమార్ వివాహ మహోత్సవంలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పాల్గొన్నారు. వరుడు చిరంజీవి వెంకట ప్రవీణ్ కుమార్ ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు నాయకులు బంధుమిత్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం మండల నాయకులు గ్రామ నాయకులు బంధుమిత్రులు ఉన్నారు.



## ఎడిటర్ వ్యూ

# చినబాబు చేతిలోనే..

ఈ నెలలో మంత్రి నారా లోకేశ్ కు కీలక పదవి లభించనుంది. పార్టీ నేతల డిమాండ్ కు చంద్రబాబు ఓకే చెప్పినట్లు తెలిసింది. ఈ నెలలో టీడీపీ మహానాడు జరగనుంది. కడప జిల్లాలో నిర్వహించనున్న ఈ మహానాడులో అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పనుంది. ఇప్పటి వరకూ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నారా లోకేశ్ అంతకంటే కీలకమైన పదవిని చేపట్టబోతున్నారన్న టాక్ పార్టీలో వినపడుతుంది. కార్యకర్తలు కూడా నారా లోకేశ్ నాయకత్వం కావాలని బలంగా కోరుకుంటుండటంతో ఈ మేరకు లోకేశ్ కు కీలకమైన పదవి కట్టబెట్టే అవకాశముందని తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే కొందరు నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఆయన నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాకపోయినా ఖచ్చితంగా అంగీకరిస్తారన్న నమ్మకంతో పసుపు పార్టీ నేతలున్నారు. ఈరోజు జరిగే పొలిట్ బ్యూరో సమావేశంలో లోకేశ్ పదవి పై చర్చించనున్నారు.

**పార్టీల్నోరీ, ప్రభుత్వంలోనూ,**

ఎవరు అవునన్నా.. కాదన్నా నారా లోకేశ్ ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలకం. ఆయన తన ముద్రను అన్ని రకాలుగా చూపించుకుంటున్నారు. దీంతో పాటు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. నారా లోకేశ్ ఈ తరం నాయకుడు కావడంతో పాటు యూత్ కు కనెక్ట్ కావడంతో ఆయన ఇమేజ్ ను మరింత పార్టీ పరంగా పెంచాలన్న ప్రయత్నంలో పార్టీ నేతలున్నారు. చంద్రబాబు నాయుడు కూడా ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వహిస్తూ ఇటు పార్టీ కార్యక్రమాలను చక్కబెట్టలేకపోతున్నారు. చంద్రబాబు కూడా వీలయినంత వరకూ జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు నియోజకవర్గాల్లోనూ ముఖ్య కార్యకర్తలతో సమావేశమవుతున్నప్పటికీ లోకేశ్ అయితే బాగుంటుందన్న సూచనలు బలంగా వినిపిస్తున్నాయి. పొలిట్ బ్యూరోతో పాటు పార్టీలోనూ యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. సీనియర్లకు మాత్రం సలహాలు, సూచనలు అందించేలా ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయనున్నారు.

**ఉప ముఖ్యమంత్రి పదవి విషయంలో...**

అయితే మొన్నటి వరకూ ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలంటూ డిమాండ్లు బాగానే వినిపించాయి. అయితే ఆ సౌండ్ ను మాత్రం చంద్రబాబు సమర్థవంతంగా కొంత అణిచి వేయగలిగారు. కొందరు ఒక అడుగుముందుకు వేసి కాబోయే ముఖ్యమంత్రి అని సంబోధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేత చీవాట్లు కూడా తిన్నారు. అయితే పార్టీలో భవిష్యత్ అంతా లోకేశ్ దే ఉంటుందని భావించిన నేతలు ఏ మాత్రం వెనక్కు తగ్గడం లేదు. డిప్యూటీ సీఎం అంటే కొన్నిఆటంకాలు ఉండవచ్చని, కానీ పార్టీ విషయంలో మాత్రం లోకేశ్ కు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని అంటున్నారు. నిత్యంకార్యకర్తలకు అందుబాటులో ఉండే లోకేశ్ కు కీలక పదవి ఇస్తేనే పార్టీ మరింత బలోపేతమవుతుందని చంద్రబాబు చెవిలో మరీ చెప్పే వారి సంఖ్య ఎక్కువవుతుంది.

**పార్టీ పగ్గాలు...**

మహానాడులో పార్టీ పగ్గాలు ఇక లోకేశ్ చేతికి అందేలా పదవిని రెడీ చేస్తున్నారట. ఇప్పటికే పార్టీ అంతా లోకేశ్ కనుసన్నల్లోనే నడుస్తుంది. అయితే అధికారికంగా దానికి ముద్ర పడాలంటే కీలకమైన పదవి అప్పగించాలన్న డిమాండ్ ఊపందుకోవడంతో పాటు లోకేశ్ అయితేనే కార్యకర్తలు కూడా హ్యాపీగా ఫీలవుతారన్న అభిప్రాయం పార్టీలో బలంగా వినిపిస్తుంది. అందుకే కడప జిల్లాలో ఈ నెలలో జరిగే మహానాడులో లోకేశ్ కు కీలక పదవిని అప్పగించే యోచనలో చంద్రబాబు కూడా ఉన్నట్లు తెలిసింది. దీంతో ఇక అధికారికంగా లోకేశ్ పార్టీలో మరింత కీలకంగా నిర్ణయాత్మక శక్తిగా చినబాబు మారనున్నారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. ఈరోజు జరిగే పొలిట్ బ్యూరో సమావేశంలో దీనిపై చర్చించి ఆమోద ముద్ర వేసే అవకాశాలున్నాయి.

# సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి

- 2 పేజి తరువాయి

ఆరోగ్యం మనం తినే తిండి, మన అలవాట్లు, జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. ప్రోటీన్లు అధికంగా ఉండే చికెన్, చేపలు, గుడ్లు వంటి ఆహారానికి ప్రాధాన్యత పెరుగుతోంది. గుడ్ల వినియోగం తగ్గిందని కొందరు మిత్రులు చెబుతున్నారు, దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. నేను కూడా ఉదయం అల్పాహారంగా కేవలం ఆమ్లెట్ మాత్రమే తీసుకుంటాను, నా జీవనశైలిని పూర్తిగా మార్చుకున్నాను" అని ఆయన వివరించారు.ప్రోటీన్లతో పాటు, సమతుల ఆహారం కోసం సిరిధాన్యాలు (మిల్లెట్స్), పండ్లు, కూరగాయల వినియోగం కూడా గణనీయంగా పెరుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మార్పుల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉద్యానవన పంటలకు (హార్టికల్చర్) ప్రాధాన్యత పెరిగిందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం కూడా హార్టికల్చర్‌ను ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు.

## మాచర్ల మున్సిపాలిటీ చైర్మన్ గా తురకా కిశోర్ ను
# తొలగించిన కూటమి ప్రభుత్వం

- 2 పేజి తరువాయి

ముఖ్యంగా కౌన్సిల్ సమావేశాలకు హాజరుకాకపోవడం వంటి అంశాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఏపీ మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 16(1)(కె) నిబంధనలను తురకా కిశోర్ ఉల్లంఘించినట్లు నిర్ధారణ కావడంతో అతడిని పదవి నుంచి తప్పిస్తున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. తురకా కిశోర్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు కూడా ప్రభుత్వం వెల్లడించింది.గతంలో చైర్మన్ అధికారాలను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై తురకా కిశోర్‌కు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ నోటీసులపై అతడి నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో, తాజా పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ ఈ తొలగింపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ పరిణామం మాచర్ల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. తదుపరి చైర్మన్ ఎంపిక ప్రక్రియపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో... టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమలపై తురకా కిశోర్ దాడి చేయడం సంచలనం సృష్టించింది. కిశోర్ పై 10 వరకు కేసులు ఉన్నట్టు తెలుస్తోంది. వాటిలో మూడు హత్యాయత్నం కేసులు కాగా, మరో 7 ఇతర కేసులు ఉన్నాయి. కిశోర్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నాడు.

## శత్రు డ్రోన్లకు చెక్!
# 'భార్గవాస్త్ర' ప్రయోగం విజయవంతం

- 2 పేజి తరువాయి

ఈ అత్యాధునిక వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇటీవలి కాలంలో పెరుగుతున్న డ్రోన్ల ముప్పును ఎదుర్కోవడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది.ఒడిశాలోని గోపాల్‌పూర్ వద్ద గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ పరీక్షలు జరిగినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు తెలిపారు. మొత్తం మూడు దశల్లో ట్రయల్స్ నిర్వహించగా, అన్నింటిలోనూ 'భార్గవాస్త్ర' తన లక్ష్యాలను కచ్చితంగా ఛేదించినట్లు వెల్లడించారు. మొదటి రెండు పరీక్షల్లో ఒక్కో మైక్రో రాకెట్‌ను ప్రయోగించగా, మూడో విడతలో రెండు రాకెట్లను కేవలం రెండు సెకన్ల వ్యవధిలో ప్రయోగించి, డ్రోన్ల సమూహాన్ని విజయవంతంగా నిర్వీర్యం చేశారు.

**2.4 కిలోమీటర్ల దూరం నుంచే శత్రు డ్రోన్లను గుర్తించే భార్గవాస్త్ర**

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, డ్రోన్ల ద్వారా ఎదురవుతున్న భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థను రూపొందించారు. 'భార్గవాస్త్ర' వ్యవస్థ శత్రు డ్రోన్లను సుమారు 2.5 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి, మైక్రో రాకెట్ల సాయంతో వాటిని కూల్చివేయగలదు. దీనిలోని శక్తివంతమైన రాడార్ వ్యవస్థ 6 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలోని గగనతల ముప్పులను పసిగట్టగలదు.

ఈ వ్యవస్థలో రెండు అంచెల రక్షణ ఉంటుంది. మొదటి అంచెలో అన్‌గైడెడ్ మైక్రో రాకెట్లు ఉంటాయి. ఇవి 20 మీటర్ల పరిధిలోని డ్రోన్ల గుంపును నాశనం చేస్తాయి. రెండో అంచెలో ఉండే గైడెడ్ మైక్రో క్షిపణులు నిర్దేశిత లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదిస్తాయి. తక్కువ ఖర్చుతో, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 'భార్గవాస్త్ర' సముద్ర మట్టానికి 5000 మీటర్ల ఎత్తులోని పర్వత ప్రాంతాలు, కొండల ప్రదేశాల్లో కూడా సమర్థవంతంగా పనిచేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఆత్మనిర్భర్ కార్యక్రమంలో దీన్ని కీలక పరిణామంగా భావిస్తున్నారు.

## భూమికి అదే డెడ్ లైన్... జపాన్ పరిశోధకుల అధ్యయనం

- 2 పేజి తరువాయి

(భూమి ఆక్సిజన్ సహిత వాతావరణ భవిష్య జీవితకాలం) పేరుతో ప్రచురితమయ్యాయి. టోక్యోలోని టోహో విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కజుమి ఒజాకి నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం, సూర్యుడి వయసు పెరిగే కొద్దీ భూ వాతావరణంలో సంభవించే మార్పులను అంచనా వేయడానికి సుమారు 400,000 అనుకరణలు (సిమ్యులేషన్లు) నిర్వహించింది. ఈ విశ్లేషణ ద్వారా భూమిపై ఆక్సిజన్ స్థాయిలు గణనీయంగా పడిపోయే సమయం గురించి ఒక అంచనాకు వచ్చారు.

**ఆక్సిజన్ క్షీణతకు కారణాలు:**

ఈ అధ్యయనం ప్రకారం, సూర్యుడు వయసు పైబడే కొద్దీ క్రమంగా మరింత వేడిగా, ప్రకాశవంతంగా మారతాడు. ఈ సౌర వికిరణం పెరుగుదల భూమి వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుంది, ఇది పలు మార్పులకు దారితీస్తుంది:

నీరు ఆవిరైపోవడం: పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా భూమిపై ఉన్న జలాశయాల నుండి నీరు వేగంగా ఆవిరై, వాతావరణంలో నీటి ఆవిరి స్థాయిలు పెరుగుతాయి.

ఉష్ణోగ్రతల పెరుగుదల: భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగి, జీవరాశి మనుగడకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడతాయి.

కార్బన్ చక్రానికి అంతరాయం: అధిక వేడి కార్బన్ చక్రాన్ని బలహీనపరుస్తుంది. వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ )ను నియంత్రించడంలో ఈ చక్రం కీలక పాత్ర పోషిస్తుంది.

మొక్కలు నశించడం: కార్బన్ చక్రం దెబ్బతినడంతో, కిరణజన్య సంయోగక్రియ ద్వారా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే మొక్కలు నశించిపోతాయి, ఫలితంగా ఆక్సిజన్ ఉత్పత్తి నిలిచిపోతుంది.

**వాతావరణంలో మార్పులు:**

కార్బన్ చక్రం క్షీణించిన తరువాత, భూ వాతావరణం అధిక మీథేన్, తక్కువ ఆక్సిజన్‌తో కూడిన ఆదిమ కాలం నాటి భూమి స్థితికి చేరుకుంటుందని పరిశోధన వెల్లడించింది. కిరణజన్య సంయోగక్రియ చేసే జీవుల విస్తరణ కారణంగా భూమి వాతావరణం ఆక్సిజన్‌తో సమృద్ధిగా మారిన 'గ్రేట్ ఆక్సిడేషన్ ఈవెంట్'కు ముందున్న పరిస్థితులను ఇది పోలి ఉంటుంది. ఒక కీలక దశకు చేరుకున్న తర్వాత, కొన్ని వేల సంవత్సరాల వ్యవధిలోనే భూమిపై ఆక్సిజన్ వేగంగా క్షీణిస్తుందని సిమ్యులేషన్లు అంచనా వేస్తున్నాయి. ఆక్సిజన్ తగ్గడంతో పాటు మీథేన్ వాయువు స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో మానవులతో సహా సంక్లిష్టమైన ఏరోబిక్ (ఆక్సిజన్‌పై ఆధారపడే) జీవులు మనుగడ సాగించడం అసాధ్యమని శాస్త్రవేత్తలు తెలిపారు.

గతంలో కొన్ని శాస్త్రీయ నమూనాలు, భూమిపై జీవరాశి మరో రెండు బిలియన్ సంవత్సరాల వరకు మనుగడ సాగిస్తుందని అంచనా వేశాయి. అయితే, ఈ నూతన అధ్యయనం ఆక్సిజన్ ఉత్పత్తి అంతమయ్యే సమయాన్ని మరింత ముందుకు తెచ్చింది. భూమిపై జీవరాశి అంతిమ వినాశం గురించి తెలిసినప్పటికీ, ఆక్సిజన్ క్షీణత ఎప్పుడు, ఎలా జరుగుతుందనే కచ్చితమైన వివరాలు ఇప్పటివరకు అస్పష్టంగానే ఉన్నాయని కజుమి ఒజాకి నొక్కిచెప్పారు. ఈ తాజా పరిశోధన, అధునాతన సూపర్ కంప్యూటర్ సిమ్యులేషన్ల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పిస్తోందని ఆయన వివరించారు.

## ఈతకు వెళ్లి చెరువులో గల్లంతైన ఐదుగురు చిన్నారులు..
# కడప జిల్లాలో తీవ్ర విషాదం

- 2 పేజి తరువాయి

ఐదుగురు చిన్నారులలో నలుగురు బంధువుల ఇంటికి వచ్చిన వారే కావడం గమనార్హం. ఆడుకోవడానికి వెళ్లిన బాలురు చీకటి పడుతున్నా తిరిగి రాకపోవడంతో మల్లేపల్లెలో కలకలం రేగింది. వారిని వెతుక్కుంటూ వెళ్లిన కుటుంబ సభ్యులు, బంధువులకు చెరువు ఒడ్డున పిల్లల బట్టలు కనిపించాయి.దీంతో వెంటనే అధికారులకు సమాచారం అందించగా.. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అధికారులు గజ ఈతగాళ్లను పిలిపించి చెరువులో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు నాలుగు మృతదేహాలు బయటపడగా.. మరో బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన వారిని దీక్షిత్, తరుణ్, పార్థు, చరణ్ గా గుర్తించారు. మరో బాలుడు హర్ష ఆచూకీ ఇంకా దొరకలేదని వివరించారు. చనిపోయిన పిల్లలంతా పన్నెండేళ్లలోపు చిన్నారులేనని తెలిపారు. కాగా, మృతదేహాలు బయటపడడంతో చిన్నారుల తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

**ఓ బాలుడి ఏడుపు మరో బాలుడిని కాపాడింది..**

చెరువులో ఈత కోసం మొత్తం ఏడుగురు బాలురు వెళ్లారని గ్రామస్థులు తెలిపారు. అయితే, మార్గమధ్యలో ఓ బాలుడు ఏడ్వడం మొదలుపెట్టాడు. దీంతో ఏడుస్తున్న ఆ బాలుడిని తీసుకుని మరొక బాలుడు వెనుతిరిగారు. దీంతో వారిద్దరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్... శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

- 2 పేజి తరువాయి

తొలి బౌద్ధ మతస్థుడు కావడం, అలాగే షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి ఈ స్థాయికి చేరిన రెండో వ్యక్తి కావడం విశేషం.నిబంధనల ప్రకారం, రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో రాష్ట్రపతి, జస్టిస్ గవాయ్‌తో భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఇతర న్యాయ ప్రముఖులు, ఉన్నతాధికారులు మరియు జస్టిస్ గవాయ్ కుటుంబ సభ్యులు హాజరైనట్లు సమాచారం. ఈ సందర్భంగా నూతన సీజేఐ బీఆర్ గవాయ్ కి ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. "భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. ఆయన పదవీకాలం అత్యంత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## వైసీపీకి మరో భారీ షాక్.. కడప మేయర్ పదవి నుంచి తొలగింపు

- 2 పేజి తరువాయి

అక్రమంగా కాంట్రాక్టులు కట్టబెట్టడంపై గత మార్చి 24న సురేశ్‌బాబుకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఇప్పటికే ఆయనపై రూ. 35లక్షల మేర అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్ 23న ఏడుగురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. అయితే, వారిని సురేశ్‌బాబు సస్పెండ్ చేయడం తీవ్ర రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆయనను విజిలెన్స్ నివేదిక ఆధారంగా మేయర్ బాధ్యతల నుంచి తప్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## గాజాలో దారుణం వైమానిక దాడిలో
# 48 మంది పౌరుల మృతి

- 2 పేజి తరువాయి

మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర గాజాలోని జబాలియా ప్రాంతంలో ఇళ్లపై వైమానిక దాడులు జరిగాయి. ఈ దుర్ఘటనలో 48 మంది పౌరులు మరణించగా, వారిలో 22 మంది చిన్నారులు ఉన్నారని స్థానిక ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అనేక నివాస భవనాలు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన ఒప్పందంలో భాగంగా హమాస్ ఒక ఇజ్రాయెల్-అమెరికన్ బందీని విడుదల చేసిన కొద్దిసేపటికే ఈ దాడులు జరగడం గమనార్హం.

మరోవైపు, గాజాలో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. దీంతో యుద్ధ విరమణ ఒప్పందంపై నెలకొన్న ఆశలు సన్నగిల్లాయి. ఇటీవల ఇజ్రాయెల్‌పై హూతీలు జరిపిన దాడుల పట్ల నెతన్యాహు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హూతీలను కచ్చితంగా ఎదుర్కొంటామని, గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను వారు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈసారి దాడులు తీవ్రంగా ఉంటాయని, బాంబుల మోతలతో హోరెత్తిస్తామని ఆయన అన్నారు.

## సింధూ జలాలపై కాళ్ల
# బేరానికి పాకిస్థాన్!

- 2 పేజి తరువాయి

ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది.సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది.అయితే, ఈ విషయంలో భారత్ తన వైఖరిని ఇదివరకే స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

## రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

- 2 పేజి తరువాయి

587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా రూ. 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ గా ఆవిర్భవించడమే గాక ఏపీ క్లీన్ ఎనర్జి కెపాసిటీ, గ్రిడ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. 2019కి ముందు 777 మెగావాట్ల సామర్థ్యంతో ఏపీ పునరుత్పాదక ఇంధనరంగంలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న రెన్యూ... ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచక విధానాలతో పెట్టుబడులు పెట్టడం ఆపేసింది.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పునరుత్పాదక ఇంధన రంగం మళ్లీ పట్టాలెక్కింది. గతేడాది అక్టోబర్ లో క్లీన్ ఎనర్జి పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలు,

పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం, రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను దావోస్ చర్చల్లో మంత్రి లోకేశ్ రెన్యూ పవర్ చైర్మన్‌కు వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఫాస్ట్-ట్రాక్ అనుమతులు, ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు పునరుత్పాదక ఇంధనరంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేయడమేగాక పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపాయి. దీంతో పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. వచ్చే ఐదేళ్లలో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు రాష్ట్రానికి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్న మంత్రి లోకేశ్ ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు జరిపి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 65వేల కోట్లతో 500 సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకు రాగా, కనిగిరిలో తొలిప్లాంట్ కు మంత్రి లోకేశ్ ఇటీవల భూమిపూజ చేశారు. టాటా పవర్ (7వేల మెగావాట్లు, రూ.49వేల కోట్ల పెట్టుబడి), ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు (రూ.1.86 లక్షల కోట్లు), వేదాంత అనుబంధ సంస్థ సెరెంటికా (10వేల మెగావాట్లు, రూ. 50వేల కోట్లు), ఎస్ఎఈఎల్ ఇండస్ట్రీస్ (1200 మెగావాట్లు, 6వేలకోట్ల పెట్టుబడులు), బ్రూక్ ఫీల్డ్ (8వేల మెగావాట్లు, రూ.50వేలకోట్ల పెట్టుబడి) తదితర ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జి రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా నిలవనుంది.

## ఐపీఎల్‌తో ప్రపంచ క్రికెట్ బిజీ బిజీ.. ఐసీసీ అవార్డు గెలుచుకున్న బంగ్లాదేశ్ ఆల్ రౌండర్




**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ మెహిదీ హసన్ మీరాజ్ 2025 ఏప్రిల్ నెలకు గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకున్నాడు. జింబాబ్వేతో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శనకు గాను ఈ బంగ్లా ఆల్ రౌండర్ కు ఐసీసీ అవార్డు వరించింది. నామినీలుగా ఎంపికైన జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజారబానీ, న్యూజిలాండ్‌కు పేసర్ బెన్ సియర్స్‌లను ఓడించి ఈ అవార్డు గెలుచుకున్నాడు. మెహదీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకోవడం ఇదే తొలిసారి. బంగ్లాదేశ్ తరపున ముష్ఫికర్ రహీమ్, షకీబ్ అల్ హసన్ ఈ ఘనత సాధించిన మూడో క్రికెటర్.

“ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకోవడం అద్భుతమైన గౌరవం. 2016 ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికవడం నా కెరీర్ ప్రారంభంలో గొప్ప మలుపు. ఈ అవార్డు కూడా అంతే ప్రత్యేకమైనదిగా అనిపిస్తుంది. ఐసీసీ నుండి ఇలాంటి గుర్తింపు నా దేశం కోసం మరింత కష్టపడి, నిలకడ ప్రదర్శన ఇవ్వడానికి నన్ను ప్రేరేపిస్తుంది. నా సహచరులు, కోచ్‌లు, అభిమానులకు నేను కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. ఈ అవార్డు వారందరికీ కూడా చెందుతుంది” అని మెహదీ హసన్ ఒక ప్రకటనలో తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. జింబాబ్వే సిరీస్‌లో మీరాజ్ అద్భుతంగా రాణించాడు. బ్యాటింగ్, బౌలింగ్ లో రాణించి ఆల్ రౌండర్ గా అదరగొట్టాడు. టెస్ట్ సిరీస్‌లో 38.66 సగటుతో 116 పరుగులు చేయడమే కాకుండా 11.86 సగటుతో 15 వికెట్లు పడగొట్టాడు.సిల్హెట్‌లో జరిగిన తొలి టెస్టులో బంగ్లాదేశ్ మూడు వికెట్ల తేడాతో ఓడిపోయినప్పటికీ.. మెహిదీ రెండు ఇన్నింగ్స్ ల్లో 10 వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్ లో 52 పరుగులకు 5 వికెట్లు.. రెండో ఇన్నింగ్స్‌లో 50 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు.

చట్టోగ్రామ్‌లో జరిగిన రెండో టెస్టులో ఈ ఆల్ రౌండర్ మ్యాచ్ విన్నింగ్ పెర్ఫార్మెన్స్ తో అదరగొట్టాడు. బ్యాటింగ్ లో 162 బంతుల్లో 104 పరుగులు చేసి టెస్ట్ క్రికెట్‌లో అతని రెండవ సెంచరీని నమోదు చేశాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో 32 పరుగులకు 5 వికెట్లు తీసి బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ 106 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. మహిళల విభాగంలో, స్కాట్లాండ్ కెప్టెన్ కాథరిన్ బ్రైస్ ఏప్రిల్ నెలలో ఐసీసీ మహిళా క్రీడాకారిణిగా ఎంపికైంది.

## కోహ్లితో ఆ కోరిక తీరనందుకు బాధగా ఉంది: ఆస్ట్రేలియా దిగ్గజ ఓపెనర్ ఎమోషనల్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ నిర్ణయం ప్రపంచ క్రికెట్ కు ఆశ్చర్యాని కలిగించింది. ఫిట్ నెస్.. ఫామ్.. అనుభవం ఇలా ఏ రకంగా చూసుకున్నా కోహ్లీ టెస్ట్ క్రికెట్ లో కొనసాగడానికి అర్హుడు. విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ పై ప్రపంచ క్రికెట్ తో పాటు ఇతర రంగంలోని టాప్ క్రీడాకారులు స్పందించారు. కోహ్లీ క్రికెట్ లో చూపించిన ప్రభావం గురించి గొప్పగా మాట్లాడారు. ఆస్ట్రేలియా దిగ్గజ ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఎమోషనల్ పోస్ట్ చేశాడు. కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పడంతో ఈ మాజీ ఆసీస్ సంతృప్తికరంగా లేనట్టు కనిపిస్తోంది. “విరాట్ టెస్ట్ ఫార్మాట్ కు అద్భుతమైన రాయబారి. నేను చూసిన ఆటగాళ్లలో అతను అత్యంత కష్టపడి పనిచేసే స్వభావం కలవాడు. మేము ప్రత్యర్థి జట్ల కోసం ఆడుతూ ఉండవచ్చు కానీ నేను అతనిలో ఎప్పుడూ గౌరవించేది అతని వైఖరి, ఆత్మవిశ్వాసం. నన్ను అడిగితే నేను కనీసం ఒక్కసారైనా విరాట్‌తో ఒకే జట్టులో ఆడాలని అనుకున్నాను. అలా చేస్తే బాగుండేది. నా జీవితంలో ఒక ఆటగాడిగా కోహ్లీతో కలిసి ఒక జట్టు తరపున ఆడలేకపోవడం నా నెరవేరని కోరికలలో ఒకటిగా మిగిలిపోతుంది” అని వార్నర్ రెవ్‌స్పోర్ట్జ్‌తో అన్నారు. దశాబ్దకాలంగా కోహ్లీ, వార్నర్ ఐపీఎల్ లో

**ప్రత్యర్థులుగా ఆడినా.. కలిసి ఒకే జట్టు తరపున ఆడే అవకాశం ఇప్పటివరకూ రాలేదు.**

కోహ్లీ రిటైర్మెంట్ వేడుకలు గ్రాండ్ గా జరగనున్నాయి. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదిక కానుంది. ఫ్యాన్స్ కోహ్లీకి టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత అతని ఓ రేంజ్ లో సెండ్ ఆఫ్ ఇవ్వాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఫ్యాన్స్ ఒక సర్ ప్రైజ్ ప్లాన్ చేసినట్టు తెలుస్తుంది.కోహ్లీ ఫ్యాన్స్ వైట్ జెర్సీలను ధరించి గ్రాండ్ గా నివాళులు ఇవ్వాలని భావిస్తున్నారు. ఈ వైట్ జెర్సీ వెనక కోహ్లీ నెంబర్ 18 ఉండబోతున్నట్టు సమాచారం. అదే జరిగితే చిన్నస్వామి స్టేడియం కోహ్లీ నినాదాలతో దద్దరిల్లడం గ్యారంటీగా కనిపిస్తుంది.

ఐపీఎల్ 2025లో కోహ్లీ 505 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల లిస్ట్ లో నాలుగో స్థానంలో నిలిచాడు. కోహ్లీ టెస్ట్ కెరీర్ విషయానికి వస్తే ఇండియా తరపున 123 టెస్టులు ఆడి 9230 రన్స్ చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 ఫిఫ్టీలు ఉన్నాయి. ‘టెస్ట్ క్రికెట్‌లో తొలిసారి బ్యాగీ బ్లూ (ఇండియా క్యాప్) పెట్టుకొని14 ఏండ్లు గడిచాయి.

# రికార్డ్ సృష్టించిన రవీంద్ర జడేజా



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జట్టు స్టార్ క్రికెటర్ రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. తాజాగా ఐసీసీ విడుదల చేసిన టెస్ట్ ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్ లో తొలి స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అదే సమయంలో సుదీర్ఘ కాలం పాటు అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆటగాడిగా రికార్డుకెక్కాడు. 1,151 రోజులుగా జడ్డూ ఈ స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక, తాజా ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా (400 పాయింట్లు) తర్వాత రెండో స్థానంలో బంగ్లాదేశ్‌కు చెందిన మెహదీ హసన్ మీరాజ్ (327 పాయింట్లు) ఉంటే... దక్షిణాఫ్రికా ఆటగాడు మార్కో యన్సెన్ (294 పాయింట్లు) మూడో ర్యాంక్‌లో ఉన్నాడు. అలాగే ఆస్ట్రేలియాకు చెందిన పాట్ కమ్మిన్స్, బంగ్లాకు చెందిన షకీబ్ అల్ హసన్ టాప్-5 జాబితాలో ఉన్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, టాప్ 10లో ఉన్న ఏకైక భారత ఆల్ రౌండర్ జడేజానే.

ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఉన్న ప్లేయర్లు వీరే

రవీంద్ర జడేజా (భారతదేశం) - 400 పాయింట్లు
మెహదీ హసన్ మిరాజ్ (బంగ్లాదేశ్) - 327 పాయింట్లు
మార్కో యన్సెన్ (దక్షిణాఫ్రికా) - 294 పాయింట్లు
పాట్ కమ్మిన్స్ (ఆస్ట్రేలియా) - 271 పాయింట్లు
షకీబ్ అల్ హసన్ (బంగ్లాదేశ్) - 253 పాయింట్లు
జాసన్ హోల్డర్ (వెస్టిండీస్) - 249 పాయింట్లు
జో రూట్ (ఇంగ్లాండ్) - 247 పాయింట్లు
గస్ అట్కిన్సన్ (ఇంగ్లాండ్) - 240 పాయింట్లు
బెన్ స్టోక్స్ (ఇంగ్లాండ్) - 235 పాయింట్లు
క్రిస్ వోక్స్ (ఇంగ్లాండ్) - 225 పాయింట్లు



## నాక్షి చౌదరి గ్లామరస్ మెటాలిక్ డ్రెస్‌లో అదరగొట్టింది

## కార్తీ లైనప్ లో అన్నీ సీక్వెల్సా?



ప్రస్తుతం ఇండియన్ సినిమాలో సీక్వెల్స్ ట్రెండ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఒక సినిమాను స్టార్ట్ చేయడం ఆ తర్వాత లెంగ్త్ ఎక్కువైందని దాన్ని రెండు భాగాలుగా చేయడం ఫ్యాషనైపోయింది. ఇలా చేయడం వల్ల నిర్మాతలకు కూడా బిజినెస్ జరుగుతుండటంతో వారు కూడా సీక్వెల్స్ కు సై అంటున్నారు.ఈ నేపథ్యంలో ముందు సినిమా హిట్ అయితే సీక్వెల్ కు నెక్స్ట్ లెవెల్ క్రేజ్ ఉంటుంది. అదే ఫస్ట్ భాగమే ఆడియన్స్ ను మెప్పించలేకపోతే వాటికి సీక్వెల్స్ చేయడం ఎందుకులే అని లైట్ తీసుకుంటున్నారు. ప్రస్తుతం పలు ఇండస్ట్రీల నుంచి ఎన్నో సినిమాలకు సీక్వెల్స్ అనౌన్స్ చేశారు. అయితే వాటిలో ఎక్కువ సీక్వెల్స్ మాత్రం తమిళ హీరో కార్తీ అకౌంట్ లోనే ఉన్నాయి.

కార్తీకి తమిళంతో పాటూ తెలుగులో కూడా మంచి క్రేజ్ ఉంది. ప్రతీ సినిమాకూ తానే సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడంతో పాటూ తెలుగులో మాట్లాడుతూ ఆడియన్స్ ను మెప్పించే కార్తీకి టాలీవుడ్ లో ఓ సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ప్రస్తుతం కార్తీ పలు సినిమాలతో బిజీగా ఉంటూ చేతిలోని సినిమాలను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని చూస్తున్నాడు.ఇండియన్ సినిమాలో రానున్న ఎక్కువ సీక్వెల్స్ కార్తీ నుంచే రానున్నాయనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుతం కార్తీ సర్దార్ సినిమాకు సీక్వెల్ గా సర్దార్2 చేస్తున్న సంగతి తెలిసిందే. దాంతో పాటూ అతని లైనప్ లో ఖైదీ2 కూడా ఉంది. వీటితో పాటూ ఖాకీకి సీక్వెల్ కూడా రానుందంటున్నారు. యుగానికి ఒక్కడు సీక్వెల్ లో కూడా కార్తీ నటించే అవకాశముందంటున్నారు. అన్నీ బావుండి కంగువా2 తెరకెక్కితే అందులో కార్తీ ఉంటాడని స్పెషల్ గా చెప్పే పన్లేదు. కానీ కంగువ సినిమా భారీ డిజాస్టర్ అయిన నేపథ్యంలో కంగువ2 ఉండే ఛాన్స్ లేదు. వీటతో పాటూ రీసెంట్ గా హిట్3 క్లైమాక్స్ లో కనిపించి హిట్4లో తానే హీరో అని చెప్పకనే చెప్పాడు కార్తీ. సో మొత్తానికి కార్తీ లైనప్ లో ఎక్కువగా సీక్వెల్సే ఉన్నాయని చెప్పొచ్చు.



## ఐశ్వర్య రాజేష్: గ్రేస్‌తో మెరుస్తున్న స్టైల్ ఐకాన్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com